జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్

STATE ROUNDUP

ఆదివారం 8, మార్చి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10


## పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు కూడా మధ్యాహ్నం భోజనం చేయాలి

--రంగారెడ్డి జిల్లా డిపిఓ సురేష్ మోహన్

- పెద్ద షాపూర్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిపిఓ సురేష్ మోహన్





# రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

- నాగర్‌గూడ ఈసీ వాగులో అడ్డుఅదుపు లేకుండా తవ్వకాలు
- అర్ధరాత్రి జేసీబీలు, టిప్పర్లతో అక్రమ రవాణా
- అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు



చేవెళ్ల, మార్చి 07 (ప్రజా జ్యోతి): చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని నాగర్‌గూడ సమీప ఈసీ వాగులో ఇసుక మాఫియా రెచ్చిపోతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా వాగులో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపి భారీగా తరలిస్తున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అండదండలతోనే ఈ అక్రమ రవాణా సాగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికుల కథనం ప్రకారం రాత్రి 10 గంటలు దాటితే వాగు పరిసర ప్రాంతాల్లో జేసీబీలు, టిప్పర్లు, ట్రాక్టర్ల శబ్దాలు వినిపిస్తుంటాయి. జేసీబీలతో ఇసుక తవ్వి టిప్పర్లు, ట్రాక్టర్ల సాయంతో వాగు గట్టుపై పెద్ద ఎత్తున డంపులు చేసి అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ అక్రమ తవ్వకాలతో ఒక్క రాత్రికే లక్షల రూపాయలు సంపాదిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇసుక మాఫియా దందా కారణంగా పర్యావరణ వ్యవస్థ

12లో..



## మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు భావించాలి

-ఇబ్బందుల్లో ఉన్న మహిళల కోసం ' స్టాండ్ విత్ హర్ ' అనే నినాదం తీసుకొని వారికి అండగా నిలబడాలి

-పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి, మార్చి 07 (ప్రజా జ్యోతి) :తెలంగాణ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో చేపడుతున్న మహిళల భద్రత లక్ష్యంగా ఆమె కోసం నిలబడండి (స్టాండ్ విత్ హర్) అనే విన్నూత కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు కూకట్ పల్లి జేఎన్టీయూ క్యాంపస్ కి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సాంకేతికత పెరిగిన తర్వాత సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు పెరిగాయని, ఈ సందర్భంలో చట్టాల బలోపేతం, రక్షణ చర్య లతో పాటు మనల్ని మనం మనుషులుగా సంస్కరించుకుని బాధ్యతతో

4లో..




## జేఎన్టీయూలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

8లో..

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి

# ఆడబిడ్డలకు వరం

-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- గండిపేట్ మండలం ఖానాపూర్ లో 62 మందికి కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



4లో..

# పెద్ద షాపూర్ వద్ద రోడ్డు దాటడానికి అండర్పాస్ ఏర్పాటు చేయాలి

**-పెద్ద షాపూర్ సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్**
**-జాతీయ రహదారి దాటేందుకు అండర్ పాస్ ఏర్పాటు చేయాలని కోరుతూ డిపిఓ కు వినతిపత్రం అందిస్తున్న సర్పంచ్, వార్డు సభ్యులు**



**రాజేంద్రనగర్, మార్చి 07 (ప్రజా జ్యోతి)** పెద్ద షాపూర్ వద్ద రోడ్డు దాటడానికి అండర్పాస్ ఏర్పాటు చేయాలని పెద్ద షాపూర్ సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామం లోకి వెళ్లాలంటే జాతీయ రహదారి దాటి వెళ్లాల్సి ఉంటుంది దాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామంలోనికి వెళ్లేందుకు జాతీయ రహదారిపై అండర్ పాస్ నిర్మాణం చేయాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా డిపిఓ సురేష్ మోహన్ కు పెద్ద షాపూర్ గ్రామ సర్పంచ్ సునీతా సత్యనారాయణ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్- బెంగళూరు జాతీయ రహదారి 44 రోడ్డు విస్తరణలో భాగంగా జాతీయ రహదారి దాటి ఊర్లోకి వెళ్లాలంటే ఎంతో మంది ప్రజలు విద్యార్థులు మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రోడ్డు దాటుతున్న సమయంలో ఎంతోమంది ప్రాణాలు కూడా పోగొట్టుకున్న ఘటనలు ఎన్నో ఉన్నాయి అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని జాతీయ రహదారి దాటేందుకు అండర్పాస్ నిర్మాణం ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. వాళ్లు పట్టించుకోకుండా రోడ్డు విస్తరణ పనులు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ దృష్టికి నైవే అధికారుల దృష్టికి తీసుకెళ్లి అండర్పాస్ నిర్మాణం ఏర్పాటు అయ్యేలా కృషి చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, నాయకులు జగదీష్, ఉదయ్, కపిల్, వార్డు సభ్యులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు కూడా మధ్యాహ్నం భోజనం చేయాలి**
**---రంగారెడ్డి జిల్లా డిపిఓ సురేష్ మోహన్**
**- పెద్ద షాపూర్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిపిఓ సురేష్ మోహన్**



**రాజేంద్రనగర్, మార్చి 07 (ప్రజా జ్యోతి)** పాఠశాలలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రంగారెడ్డి జిల్లా డిపిఓ సురేష్ మోహన్ పేర్కొన్నారు.ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను రంగారెడ్డి జిల్లా డిపిఓ సురేష్ మోహన్, పెద్ద షాపూర్ గ్రామ సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని డిపిఓ సురేష్ మోహన్ పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలోని పరిసరాలలో పరిశీలించి అక్కడ అపరిశుభ్రంగా ఉండడంతో ఉపాధ్యాయులను పారిశుద్ధ కార్మికులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి అపరిశుభ్రమైన పనులు కనిపిస్తే చర్యలు తప్ప ఉన్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా కలిసి మధ్యాహ్న భోజనం చేయాలన్నారు. పర్యావరణాన్ని కాపాడే విధంగా విద్యార్థులకు కూడా సూచనలు ఇవ్వాలన్నారు. పాఠశాలలో ఉన్న చెత్త చదవరాన్ని యుక్త ప్రతిపదిగిన తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తను బహిరంగంగా కాల్చడం, రోడ్లపక్కన వేయడం నిషేధమన్నారు. విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనం కూడా నాణ్యత కూడిన పౌష్టికాహారాన్ని అందించే విధంగా ఎప్పటికప్పుడు గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పరిశీలిస్తూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. సర్పంచి వార్డు సభ్యులు వారానికి ఒకసారైనా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ సతీష్ రెడ్డి,శంషాబాద్ ఎంపీడీవో మున్ని, ఎంపీఓ రమేష్ గౌడ్, నాయకులు సత్యనారాయణ గౌడ్, గాదె రాజశేఖర్, జగదీష్, ఉదయ్, కపిల్, లక్ష్మయ్య, బాలరాజ్, ఉపాధ్యాయులు, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# హయత్ నగర్ లో ఘనంగా వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తరి భీమ్ రాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం**
**ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్**



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 07 (ప్రజాజ్యోతి)** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెల్ల దొరల గుండెల్లో నిద్రించిన పోరాటయోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవాడ జాతీయ రహదారి హయత్ నగర్ మండల కార్యాలయం పక్కన శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తిరి భీమ్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ విచ్చేసి వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిట్ల శ్రీధర్ మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో తెల్లదొరలను ఎదిరించి పోరాటం చేసిన వడ్డే ఓబన్న విగ్రహాన్ని హయత్ నగర్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమని వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ కమిటీని ఆయన అభినందించారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తరి భీమ్ రాజ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామం అనగానే సిపాయిల తిరుగుబాటు ఉత్తర భారతీయులే ఎక్కువగా గుర్తుకు వస్తారని, కానీ అంతకు పది సంవత్సరాల ముందే తెలుగు నేల మీద బ్రిటిష్ వాళ్ళ గుండెల్లో నిద్రపోయిన ఒక వీరుడు ఉన్నాడని ఆయనే వడ్డే ఓబన్న అన్నారు. బ్రిటిష్ వారి తుపాకులకు ఎదురొడ్డి నిలిచి అడవిని ఆయుధంగా మలుచుకొని గెరిల్లా యుద్ధంతో ఆంగ్లేయులకు చుక్కలు చూపించిన ఓ అజ్ఞాత యోధుడన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి తెలుగు నాట తొలిసారి సవాల్ చేసిన ఉయ్యాల నరసింహారెడ్డికి మిత్రుడు, జీవితంలోనూ పోరాటంలోనూ మరణం లోను వెంట నిలిచిన వీరుడు వడ్డే ఓబన్న అన్నారు. బ్రిటిష్ ఆర్థిక మూలాలను దెబ్బతీసి ఆ డబ్బులను పేదలకు పంచిపెట్టిన మహనీయుడు వడ్డే ఓబన్న ఉయ్యాల నరసింహారెడ్డి, వీళ్ళ ఇద్దరినీ పట్టుకోవడానికి బ్రిటిష్ సైన్యం పెద్ద ఎత్తున మొహరించడం జరిగిందని,1846 సంవత్సరం అక్టోబర్ 6న గిద్దలూరు సమీపంలో జగన్నాథ కొండ వద్ద ఇరు వర్గాల మధ్య భీకర పోరు నడిచిందన్నారు. వేలాదిమంది బ్రిటీషుల ఆధునిక ఆయుధాలకు తన చిన్న సైన్యంతో ఎదిరించి పోరాడుతూ 39 ఏళ్ల ఓబన్న నేలకొరిగారన్నారు. ఆయన త్యాగాలను గుర్తిస్తూ నేడు హయత్ నగర్ లో ఆయన విగ్రహాన్ని నెలకొల్పడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, హయత్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ చెన్నగౌని రవీందర్ గౌడ్, టి పి సి సి కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్,దళిత సంఘాల నాయకులు పారందస్వామి, ఎర్ర రవీందర్, భాస్కర్ సాగర్, మోకాస్, నక్క రవీందర్ గౌడ్, నక్క రంజిత్ గౌడ్, రంగారెడ్డి జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు మట్టపల్లి మల్లేష్ గౌడ్, బోడ శ్రవణ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లపు శివకుమార్, బోదాసు రవి పాల్గొన్నారు.

# శ్రీముక్తి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ మార్చ్ 7(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ డి పోచంపల్లి లోని అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ ముక్తి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీముఖి ఆంజనేయస్వామి విగ్ర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్, వాడు ప్రెసిడెంట్ కొర్ర అమర్ సింగ్ నాయక్ నాయకులు అనిల్, మరియు ఆలయ కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి, నక్క స్వామి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఇటీవల ప్రమాదవశాత్త రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ నాయకులు డి.పోచంపల్లి నివాసులు బోయినీ జీతయ్య వారి నివాసంలో పరామర్శించి రోజువారి యోగాక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మెదక్ చిన్న శంకరంపేటలోని శ్రీనివాస్ ఫంక్షన్ హాల్ లో దుండిగల్ నివాసులు ఆకుల ఆంజనేయులు కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

# అందరికీ అందుబాటులో బిఆర్ ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 7(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు జనం మెచ్చిన నేత, కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

# ఉచిత దంత వైద్య శిబిరం ప్రారంభించిన సొంటి రెడ్డి పున్నారెడ్డి, చైతన్య



**కుత్బుల్లాపూర్ మార్చ్7(ప్రజా జ్యోతి )** ఉచిత దంత వైద్య శిబిరాన్ని మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సొంటిరెడ్డి చైతన్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దంత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఈ ఉచిత డెంటల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిర్వహించిన మెడికల్ క్యాంప్ లో సుమారు 500 మంది పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన చేవెళ్ల బీఆర్ఎస్ నేతలు

**- పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై చర్చ**



**చేవెళ్ల మార్చి 07(ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్టం చేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) సూచించారు. చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు గచ్చిబౌలిలోని ఆయన నివాసంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, పటోళ్ల హనుమంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రామగౌడ్, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, తలారి యాదయ్య,గోనె కరుణాకర్ రెడ్డి, చాకలి కృష్ణ, తదితరులు కేటీఆర్‌ను కలిసి పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా చేవెళ్ల మండలంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై పోరాటం వంటి అంశాలపై కేటీఆర్‌తో సుదీర్ఘంగా చర్చించినట్లు నాయకులు తెలిపారు. కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని కేటీఆర్ ఈ సందర్భంగా నాయకులకు దిశానిర్దేశం చేసినట్లు పేర్కొన్నారు.

## మైలార్దేవుపల్లి డివిజన్ సాయిబాబా నగర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

**- పాల్గొన్న మైలార్దేవుపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, మార్చి 07 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్ లో బిజెపి సీనియర్ నాయకులు సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏటిజి ఫౌండేషన్ ఉచిత కంటి శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమాని డివిజన్లోని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజల కోరారు. ఈ కార్యక్రమం ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రావుల భాస్కర్, మురళి,గోపాల్ నాయక్, భూషణ్, ప్రభుదాస్, గురు స్వామి, రంజిత్ సింగ్, భరత్, రమేష్ రెడ్డి, శంకర్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ భూలక్ష్మి దేవి వార్షికోత్సవంలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ మార్చ్ 7 ప్రజా జ్యోతి** ఉప్పల్ డివిజన్ పరిధిలోని న్యూ భరత్ నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ భూలక్ష్మీ దేవి వార్షికోత్సవంలో జరిగిన ప్రత్యేక పూజల్లోపాల్గొన్న ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ భూలక్ష్మీ కటాక్షం అందరి మీద వుండాలిఅని ఉప్పల్ నియోజక వర్గ ప్రజలు అందరు సంతోషంగా ఉండాలని రజిత పరమేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో న్యూ భారత్ నగర్ కాలనీ అధ్యక్షులు జాజుల నగేష్ దేవాలయం అధ్యక్షులు పగడాల వెంకటేష్ యాదవ్ సల్ల ప్రభాకర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి అన్న వెంకటేష్ వేముల దుర్గరెడ్డి కుంచాల చలపతి రావు అన్నపు రెడ్డి వెంకట్ రెడ్డి కోమిడి మధు సూదన్ రెడ్డి నర్సింహ చారి గుండ్లపల్లి నిర్మల పంగ నర్సింహ రెడ్డి మధనం లక్ష్మి బాయి సాగ మంచి సావదమ్మ సల్ల ప్రతాప్ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గిరినగర్‌లో ఘనంగా కార్యక్రమం

**-- కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు**


**కుత్బుల్లాపూర్ మార్చ్ 7(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 283 డివిజన్ గిరి నగర్ పరిధిలోని ఆదర్శనగర్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నవ జ్యోతి స్కూల్ ప్రిన్సిపల్ ఇంద్ర , డాక్టర్ పద్మావతి , సీనియర్ నర్స్ కార్యం లక్ష్మి పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధికి కీలకమైన పాత్ర పోషిస్తున్నారని, ప్రతి రంగంలో మహిళలు ముందుండి విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. మహిళల సాధికారత కోసం అందరూ కలిసి కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం పరిధిలోని ఆలయంలో నిర్వహించిన హోమ కార్యక్రమంలోని ప్రత్యేక పూజలో పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో ఉండాలని



ప్రార్థించారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బి. శివకుమార్, మహిళా అధ్యక్షురాలు మాధవి రాణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నీ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు చిన్నమ్మ, డివిజన్ ఉపాధ్యక్షులు కార్యం ప్రకాష్, డివిజన్ మహిళా ఉపాధ్యక్షురాలు లక్ష్మి రెడ్డి, కార్యదర్శి ఎస్. లక్ష్మి, ప్రధాన కార్యదర్శి నీల గుప్తా, భాగ్య, జానకి, భాస్కర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, ప్రవీణ్ ముదిరాజ్, వెంకటేష్, చంటి తదితరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**-ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మహిళా దినోత్సవ వేడుకలు**



**ఉప్పల్ మార్చ్ 7 ప్రజా జ్యోతి** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పా రెడ్డి ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. మొదటగా ఈ వేడుకలలో పాల్గొన్న మహిళలు నిర్వాహకులు నిర్వహించిన పలు ఆటలు, పాటలు పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కల్పించిన వారికి నిర్వాహకులు ముఖ్య అతిథిలచే పలు బహుమతులు అందించడం జరిగింది అనంతరం అతిథులు మాట్లాడుతూ మహిళల యొక్క గొప్పతనాన్ని,వారి ప్రేమను సహనాన్ని వివరిస్తూ మహిళల యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు మన భగాయత్లో మహిళలకు పలు ఆరోగ్య పరమైన విషయాలలో సలహాలు,సూచనలు చేస్తూ నిరంతరం అందుబాటులో ఉండే ఆశా వర్కర్ నాగజ్యోతి ని,అదేవిధంగా మన పరిసరాల ను ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తున్న పారిశుధ్య కార్మికురాలకు స్పాన్సర్స్ సహకారంతో బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా నిర్వాహకులు మేకల లావణ్య మేకల మేఘమాల మంజుల స్వర్ణ లత సుజాత స్వప్న రవళి గాయత్రి స్వాతి రెడ్డి డాక్టర్ కౌటిల్య రెడ్డి నేహా డాక్టర్ సింధూరి రాధా కరుణ అపర్ణ పద్మ అసోసియేషన్ సభ్యులు: సుభాన్ రెడ్డి ముజాకరి పవన్ రంగనాథ్ బంగ్లా శ్రీనివాస్ రెడ్డి వినయ్ సాగర్ సుధాకర్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సంగమేశ్వర్ రెడ్డి రవీందర్ రెడ్డి గోపాల్ రెడ్డి వెంకటయ్య నరేంద్ర చౌదరి నవీన్ చంద్రశేఖర రావు వినోద్ రాజు గౌడ్ కోటేశ్వం రావు పెద్ద ఎత్తున భగాయత్ మహిళలు, నివాసితులు తదితరులు పాల్గొన్నారు.ం

# మహిళల భాగస్వామ్యంతోనే సమాజ పురోగతి

**- మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి**

**- సిల్వర్ డైల్ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**



**చేవెళ్ల మార్చి 07(ప్రజా జ్యోతి):** మహిళల భాగస్వామ్యంతోనే సమాజం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల కేంద్రంలోని సిల్వర్ డైల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ... మహిళల సాధికారత, సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాలని ఆమె ఆకాంక్షించారు. పాఠశాల కరెస్పాండెంట్ మోహన్ చారి విద్యార్థులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపల్ సునీత రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమర కాలం నుంచి నేటి అభివృద్ధి దిశగా దూసుకుపోతున్న భారతదేశంలో మహిళల విశేష కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మున్సిపల్ చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులను, పాఠశాల మహిళా ఉపాధ్యాయుల బృందాన్ని ఘనంగా సత్కరించింది. వేడుకల్లో పాఠశాల విద్యార్థినులు ప్రముఖ మహిళా వ్యక్తుల వేషధారణలో ముస్తాబై అందరిని ఆకట్టుకున్నారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, ఉపన్యాసాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు కళ్యాణి యాదగిరి, శైలజ ఆగి రెడ్డి, మనిషా అనంత రెడ్డి, కృష్ణ నాయక్, మద్దెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరం

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**- గండిపేట్ మండలం ఖానాపూర్ లో 62 మందికి కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**




**రాజేంద్రనగర్,మార్చి 07 (ప్రజా జ్యోతి)** కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరం లాంటివని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన 62 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గండి పేట మండలం ఖానాపూర్ లోని కమ్యూనిటీ హాలులో లబ్ధిదారులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేద ప్రజల ఆడబిడ్డలకు వరం లాంటివి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు. ప్రతి



పేదవాడికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ?500 గ్యాస్ సిలిండర్ లాంటి పథకాలు ప్రవేశపెట్టి నేరుగా పేదలకు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డులు, రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకాలు తీసుకొచ్చి పేదవారికి అందించడం జరుగుతుందన్నారు. తెల్ల రాయిషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం పథకాన్ని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి ఇవ్వడం జరిగింది అన్నారు. పేదవారు తమ కూతురు పెళ్లిలు చేయాలంటే ఎంతో ఇబ్బందులు పడుతున్నారని గమనించి వారి పెళ్లిలకు ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని ఉద్దేశంతోనే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తీసుకువచ్చి వారికి అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా పేద మహిళలకు ఎంతో తోడ్పాటు కల్పించిందన్నారు. ఇంకా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు రానివారు నిరాశపడుద్దని విడతలవారీగా వాటిని అధికారులు పరిశీలించి అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్,నాయకులు నర్సింహా, రెవెన్యూ సిబ్బంది, జిహెచ్ఎంసి సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు భావించాలి

**-ఇబ్బందుల్లో ఉన్న మహిళల కోసం ' స్టాండ్ విత్ హర్ ' అనే నినాదం తీసుకొని వారికి అండగా నిలబడాలి**
**-పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, మార్చి 07 (ప్రజా జ్యోతి) :**తెలంగాణ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో చేపడుతున్న మహిళల భద్రత లక్ష్యంగా ఆమె కోసం నిలబడండి (స్టాండ్ విత్ హర్) అనే విన్నూత కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు కూకట్ పల్లి జేఎన్టీయూ క్యాంపస్ కి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సాంకేతికత పెరిగిన తర్వాత సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు పెరిగాయని, ఈ సందర్భంలో చట్టాల బలోపేతం, రక్షణ చర్యలతో పాటు మనల్ని మనం మనుషులుగా సంస్కరించుకుని బాధ్యతతో మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు భావించాలని అన్నారు. ప్రతి మహిళను మన ఇంటి ఆడబిడ్డగా భావించి, గౌరవించాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడంతో మన బాధ్యత తీరిపోలేదు. మహిళల ప్రాధాన్యతను గుర్తించి, బాధ్యతలను అప్పగించడంలో ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మహిళల



పేరుతోనే అందిస్తున్నమని, రేషన్ కార్డుల నుంచి ఇందిరమ్మ ఇళ్ల వరకు మహిళల పేరుతో అందిస్తున్నాం అన్నారు. సోలార్ విద్యుత్ నుంచి ఆర్టీసీ అద్దె బస్సుల వరకు మహిళలను వ్యాపారవేత్తలుగా ప్రోత్సహిస్తున్నాం అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లక్ష్య సాధనలో మహిళల ముందడుగే కీలకం. మహిళలు ఆర్థిక ప్రగతి సాధించడంతోనే తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతుంది. మహిళలకు సంపూర్ణ భద్రత కల్పించడంతోనే ఇవన్నీ నెరవేరుతాయని అన్నారు.

## ఎన్టీఆర్ నగర్ కాలనీ అధ్యక్షులు వాసు చారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**-ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్**



**ఉప్పల్ మార్చి 7 ప్రజా జ్యోతి** ఎన్టీఆర్ నగర్ కాలనీ అధ్యక్షులు వాసుచారి ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, సహపంక్తి భోజనం చేసిన మాజీ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ సమాజంలో పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో ఆవశ్యకమని, హైదరాబాద్ మహానగరం పరిశుభ్రంగా ఉండడానికి ముఖ్య కారణం పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న మహిళా సోదరీ మణులందరికీ ప్రత్యేకంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పారిశుధ్య కార్మికులను సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తూ చాలా సంతోషంగా ఉందని అన్నారు. అలాగే వైద్య, పోలీసు, ఉపాధ్యాయ, ఆర్ టి సి తదితర విభాగములలో మహిళల పాత్ర సమాజం గర్వించే స్థాయిలో ఉందని, మహిళలను వంటింటికే పరిమితం చేయకుండా వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ముందుకు నడిపిస్తున్న మహిళా సంఘాలకు ముఖ్యంగా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక ఆడబిడ్డల సంక్షేమం అభివృద్ధి కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు ప్రజల గుండెల్లో నిలిపోయాయని గుర్తు చేశారు మహిళల కోసం ఆరోగ్య మహిళ కళ్యాణ లక్ష్మీ లాంటి ఎన్నో పథకాలు అలాగే మహిళా భద్రత కోసం కేసీఆర్ ఎంతో ప్రాధాన్యత ఇచ్చి, రాష్ట్రంలో మహిళలకు షీ టీమ్స్ తో భరోసా కల్పించాలని గుర్తు చేశారు పోలీసు శాఖలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించారని, విద్యార్థినిల కోసం ప్రత్యేకంగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాజకీయంగా రిజర్వేషన్లు అమలు చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో మంది మహిళలకు అవకాశాలు కల్పించారన్నారు. రాబోయే రోజులలో కూడా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో స్థానిక నాయకులు మధు ముదిరాజ్, నరేష్ గౌడ్, అరుణ్ కుమార్, భీష్మచారి, శంకర్ గౌడ్, మురళీ ఎస్ఎఫ్ఏ లు పద్మారెడ్డి, భూలక్ష్మీ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ బాగయత్ లోనే ఎమ్మెల్సీ కార్యాలయం ఏర్పాటు

**- ఫలించిన ఎమ్మెల్యే కృషి ఫలితం**
**- సీఎం తో మాట్లాడి బాగయత్ లో వచ్చే విధంగా కృషి**



**ఉప్పల్ మార్చి 7 ప్రజా జ్యోతి** ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి ఫలితంగా ఉప్పల్ భగాయత్లోని ఆ స్థలాన్ని అధికారులు యుద్ధ ప్రాతిపదికన చదును చేస్తున్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్ గిరి బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి తో పరిశీలించారు. మల్కాజ్గిరి కార్పొరేషన్ ఏర్పడినప్పటి నుంచి ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సరికొత్త భవనం కోసం ఉప్పల్ భగాయతె అనువైన స్థలమని ప్రభుత్వంలోని పెద్దల అలోచనగా ఉన్నట్లు తెలుస్తోంది. నగరానికి అతి చేరువలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విశాలమైన రోడ్లు పార్కులతో మూసీకి పక్కనే రూపొందించిన ఉప్పల్ భగాయత్లో స్థలం అందుబాటులో ఉండడంతో పాటు గురువారం ఆగమేఘాల మీద ఆ స్థలాన్ని ఉప్పల్ భగాయత్లో చదును చేస్తున్న ప్రభుత్వ స్థలం ఎంఎంసీ అధికారులు చదును చేయిస్తుండడంతో ఇక్కడే ఏర్పాటు అవుతుంది అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.నగరానికి చేరువలో భౌగోళికంగా మల్కాజ్ గిరి కార్పొరేషన్ పరిధిలో ఉప్పల్ కేంద్ర బిందువుగా ఉండడం, విశాలమైన, అనువైన స్థలం ఉండడం ఇక్కడే కార్పొరేషన్ కార్యాలయం నిర్మిస్తారనే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో డాక్టర్ వశిష్ట శర్మ చే వేణుగాన గాత్ర కచేరీ

**- ఈ కచేరిలో డాక్టర్ వశిష్ట శర్మ తన వేణు గాన మాధుర్యంతో వృద్ధాశ్రమ వాసులకు వీనుల విందు**



**శేరిలింగంపల్లి,మార్చ్ 07 (ప్రజాజ్యోతి):**డాక్టర్ వశిష్ట శర్మ వృత్తి రీత్యా డాక్టర్ అయినప్పటికీ సంగీతం పై ఉన్న ప్రేమతో ఆయన వేణువు పై ప్రావీణ్యాన్ని సంపాదించి పలు కచేరిలు చేశారు. డాక్టర్ వశిష్ట శర్మ సంగీత ప్రయాణం 2020లో ప్రారంభమైందిభక్తి కచేరీలు,ప్రత్యక్ష ప్రదర్శనలు సంగీత రికార్డింగ్లను చురుకుగా ప్రదర్శిస్తున్నారు కళాత్మక భక్తితో విద్యా నైపుణ్యాన్ని మిళితం చేస్తున్నారు.సిఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ కె.నారాయణ డాక్టర్ వశిష్ట శర్మ ను శాలువతో సత్కరించారు.డాక్టర్ వశిష్ట వైద్య విద్యను ఇటీవలనే పూర్తి చేసి ఎండీఎస్ కు సన్నద్ధమవుతున్నారని,అయినప్పటికీ వేణు వాద్యం పై పట్టుసాధించారని అభినందించారు.వారు భవిష్యత్ లో ఉన్నతశిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు.వృద్ధాశ్రమ డైరెక్టర్ వి. చెన్నకేశవరావు స్వాగతం పలికారు.సిఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కంభంపాటి అజయ్ కుమార్ వందన సమర్పణ చేశారు.ఈకార్యక్రమం లో పాలి క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కే. రజిని,మహిళా సంక్షేమ కేంద్ర డైరెక్టర్ జ్యోస్యబట్ల కల్పన,సభ్యురాలు వయ్యకంటి లలిత,వంకా లక్ష్మి,హోం కమిటీ సభ్యులు చెన్నమనేని వెంకటేశ్వరరావు,తానియా, ఎన్ రాజేందర్ రావు,హోం మేనేజర్ శ్రీనివాస్,ఆశ్రమ వాసులు,తదితరులు పాల్గొన్నారు.ఆశ్రమ వాసులు మల్లంపాటి వెంకటేశ్వరరావు,యలమంచిలి దుర్గాప్రసాద్, చెన్నమనేని వెంకట్రామ రావులు వశిష్ట శర్మను ఆశీర్వదించారు.



# విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రణించాలి

## పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, మార్చి 07 (ప్రజా జ్యోతి) :**విద్యార్థులు చిన్నతనం నుంచి అన్ని రంగాల్లో రాణించాలని కూకట్ పల్లి జోన్ వెంకటేశ్వర నగర్ డివిజన్, పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. పాపిరెడ్డి నగర్ లోని రెయిన్‌బో హై స్కూల్లో శుక్రవారం సాయంత్రం జరిగిన ప్రీ-ప్రైమరీ డే, గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల కర్‌స్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పి.ధర్మారావు, రెయిన్‌బో హై స్కూల్ ప్రిన్సిపల్ సునీత, షాపూర్ బ్రాంచ్ ప్రతినిధి హరీష్, లక్ష్మి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు లక్ష్మి తో పాటుగా విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# విద్యతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటాలి





సంగారెడ్డి జిల్లా విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోను ప్రతిభ చాటాలని ప్రిన్సిపల్ శ్రీమతి ప్రీతి పేర్కొన్నారు. సదాశివపేట జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నిర్వహించిన స్కూల్ ఎక్స్‌పోలో క్రీడలపై ప్రత్యేక ప్రాజెక్ట్ ప్రదర్శించారు. ఈ ప్రాజెక్ట్ విద్యార్థుల్లో క్రీడల ప్రాముఖ్యత, శారీరక దృఢత్వంపై అవగాహన పెంచుతుందని స్పష్టం చేశారు. శారీరక విద్య ఉపాధ్యాయులు సాయి కిరణ్ మార్గదర్శకత్వంలో ఈ ప్రాజెక్ట్ ఏర్పాటు కాగా, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు. సైన్స్ టీచర్ రాణా ప్రతాప్ విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఈఓ పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రదర్శనను ప్రశంసించారు. కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి, మరియు డైరెక్టర్ అమరేంద్ర రెడ్డి, స్కూల్ ఎక్స్‌పో విజయవంతంగా నిర్వహించినందుకు అభినందించారు.

# వెంకటరత్నం పార్థివ దేహానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, మార్చి 07 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కెపి హెచ్బి డివిజన్, గోపాల్ నగర్‌కు చెందిన వెంకటరత్నం పార్థివ దేహానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నివాళులు అర్పించారు. ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి దుఃఖాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కో కోఆర్డినేటర్ సతీష్ అరోరా వెం కటరత్నం పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. వెంకటరత్నం మరణం బాధాకరమని పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.


# 8వ కేంద్ర వేతన సంఘంపై ఉద్యోగ సంఘాల సమావేశం




**బోయిన్‌పల్లి, మార్చి 07 (ప్రజా జ్యోతి):** ఎంఈఎస్ ఎంప్లాయీస్ యూనియన్ మూడ్ ఫోర్డ్ (తెలంగాణ & ఆంధ్రప్రదేశ్) జనరల్ సెక్రెటరీ పి. పరశురాం ఆధ్వర్యంలో శనివారం 8వ కేంద్ర వేతన సంఘానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై ఉద్యోగ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు , పెన్షనర్లకు ప్రయోజనం కలిగే విధంగా పలు కీలక అంశాలను అజెండాగా తీసుకుని విస్తృతంగా చర్చించారు.సమావేశంలో ప్రధానంగా 8వ కేంద్ర వేతన సంఘం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్, గత పే కమిషన్ల చరిత్ర, 8వ పే కమిషన్‌కు ప్రతిపాదించాల్సిన ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్, కనీస వేతనం వంటి అంశాలపై చర్చించారు. అదేవిధంగా 2016 సంవత్సరం నుండి 7వ పే కమిషన్ ప్రకారం ఎంఈఎస్ ఇండస్ట్రియల్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డ్రెస్సు అలవెన్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఇక 8వ పే కమిషన్‌లో ఉద్యోగులకు ఇవ్వాల్సిన వివిధ అలవెన్సులపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని, ఉద్యోగులకు మధ్యంతర ఉపశమనం (ఇంటెరిమ్ రిలీఫ్) ఇవ్వాలని సమావేశంలో ప్రతిపాదించారు. అలాగే డియర్‌నెస్ అలవెన్స్‌లో 50 శాతం విలీనం చేయడం, ఎంఏసిపి (ఎం ఏ సి పి) లోపాలను సరిదిద్దడం, కరోనా కాలంలో నిలిపివేసిన 18 నెలల డీఏ బకాయిలను విడుదల చేయడం వంటి అంశాలను కూడా చర్చించారు.పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు 12 సంవత్సరాల తర్వాత కమ్యూటేషన్ పునరుద్ధరించాల్సిన అవసరాన్ని సమావేశంలో ప్రస్తావించారు. అలాగే కోర్టు ఆదేశాలను సమాన పరిస్థితుల్లో ఉన్న ఉద్యోగులందరికీ అమలు చేయాలని సూచించారు. సీజీఈఐఎస్ (సి జి ఈ ఐ ఎస్) నెలవారీ చందాను ప్రస్తుతం ఉన్న రూ.30 నుండి రూ.3000 వరకు పెంచడం, అలాగే వార్షిక వేతన పెరుగుదలను ప్రస్తుతం ఉన్న 3 శాతం నుండి 8 శాతానికి పెంచాలని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ పై అంశాలపై కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. 8వ కేంద్ర వేతన సంఘం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశానికి రక్షణ మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ ( ఎం ఓ డి) మూడవ స్థాయి జేసీఎం సభ్యుడు, యూనియన్ జనరల్ సెక్రటరీ పి. పరశురాం అధ్యక్షత వహించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం. విజయ్ కుమార్ యాదవ్, సీజీఈయూ వర్కింగ్ కమిటీ సభ్యుడు నాగేశ్వరరావు హాజరయ్యారు. అలాగే వివిధ ప్రాంతాల ఏరియా సెక్రటరీలు, యూనియన్ క్రియాశీల సభ్యులు పాల్గొన్నారు.ఈ సూచనలు అమలు చేస్తే దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్లకు ఎంతో మేలు జరుగుతుందని నాయకులు తెలిపారు. ఉద్యోగుల హక్కులు సంక్షేమం కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు భారీ ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు ప్రబలకుండా ఉంటాయి

## కూకట్ పల్లి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి



**కూకట్ పల్లి, మార్చి 07 (ప్రజా జ్యోతి) :**ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయని కూకట్ పల్లి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి అన్నారు. శనివారం వివేకానంద నగర్ డివిజన్, రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు దోమల నిర్మూలన గురించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి పాల్గొని కాలనీవాసులకు, కమిటీ సభ్యులకు దోమల నిర్మూలన గురించి క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా కాలనీలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి మాట్లాడుతూ మా కాలనీలో వీలైనంతవరకు శుభ్రంగా ఉంచడానికి మేము సాయ శక్తుల కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామచంద్ర రావు, కమిటీ సభ్యులు జి ప్రసాద్, ఎన్ మూర్తి, టైగర్ పురుషోత్తం, సూర్యనారాయణ, కిషోర్, సునీత, సునీల్ పటేల్, నరేందర్ రెడ్డి, శీను, నాని, చల్లారావు, అంజి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. కమిషనర్ చాముండేశ్వరి కాలనీ అధ్యక్షులు, కార్యదర్శి, కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మీ కాలని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుతూ ఏ కార్యక్రమానికైనా ముందుండి విజయవంతంగా నిర్వహిస్తుంటారని అధ్యక్ష, కార్యదర్శులు, కాలనీ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ బీసీలకు సమగ్ర స్థానం 42% రిజర్వేషన్ కల్పించాలి

## -ఆల్ ఇండియా చైర్మన్ అనిల్ జయంతి యాదవ్ కు వినతి పత్రం అందించిన బేరి రామచంద్ర యాదవ్




**శేరిలింగంపల్లి,మార్చి 07 (ప్రజాజ్యోతి):** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ చైర్మన్ అనిల్ జైహింద్ యాదవ్ పాల్గొన్న సమావేశం నేషనల్ కోఆర్డినేటర్ కమిటీ కన్వీనర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఓబిసి సెంట్రల్ కమిటీ తెలంగాణ అన్ని జిల్లాల రాష్ట్ర పర్యటనలో భాగంగా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో అన్ని కులాల సంఘాల ఓ బి సి మీటింగ్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు యునైటెడ్ ఫ్రంట్ చైర్మన్ అయిన బేరి రామచంద్ర యాదవ్ బృందం. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓ బి సి సంక్షేమ పథకాలు 42% రిజర్వేషన్లు ఓ బీసీలకూ జరుగుతున్న సామాజిక సంక్షేమ న్యాయ పథకాలను కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారము పర్యటనకు ఆలిండియా ఓబీసీ చైర్మన్ అనిల్ జైహింద్ యాదవ్ ప్రధాన కార్యదర్శి అరుణ్ కేతన్ యూనివర్సిటీలో జరిగిన సమావేశంలో పాల్గొనడం జరిగింది .నేషనల్ కోఆర్డినేటర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్రీయ విశ్వవిద్యాలయంలో సమావేశం జరిగింది .లేక్వ్యూ గెస్ట్ హౌస్ లో జరిగిన ఈ సమావేశంలో అనేకమంది కుల పెద్దలు సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మహిళా అధ్యక్ష కార్యదర్శులు యువత అధ్యక్ష కార్యదర్శులు స్టూడెంట్స్ ఆర్గనైజేషన్స్ ఓ బి సి అధ్యక్ష కార్యదర్శులు అన్ని కులాల సంఘాల వారు అనేకమంది పాల్గొన్నందున కోఆర్డినేషన్ మీటింగ్ గొప్పగా జరిగినందుకు ఓబీసీ చైర్మన్ మరియు కేడర్ సంతోష పడింది.ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ... విద్యా వైద్యం విషయంలో ఓ బీసీలకు న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం చేయాలని ఓబీసీలకు స్కాలర్షిప్స్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది రాజకీయ సామాజిక సంక్షేమ అన్ని ఆర్థిక రంగాలలో కూడా ఓబిసి ప్రజానీకానికి న్యాయం చేయాలని రాజ్యాధికారంలో కూడా మా భాగస్వామ్యం భాగ్య దారి అని ఓబీసీ చైర్మన్ కి విన్నవించడం జరిగింది రాజకీయ సామాజిక ఆర్థిక విద్య వైద్యం విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని విన్నవించడం జరిగింది. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ సోనియా గాంధీ మాకు తెలంగాణ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఇందిరా గాంధీ ప్రధానమంత్రి ద్వారా కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలంగాణలో స్థాపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఓబీసీ పెద్దల అనేకమంది బేరి రామచంద్ర యాదవ్ తో పాటు ఆర్కే సాయన్న ముదిరాజ్ యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుమార్ యాదవ్ కన్వీనర్ కిరణ్ కుమార్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ కన్వీనర్ శివ ముదిరాజ్ యాదవ్ విజన్ కిరణ్ యాదవ్, నక్క మహేష్ యాదవ్, స్టేట్ యాదవ సంఘం యూత్ ప్రెసిడెంట్ యశ్వంత్ రాజ్ యాదవ్,అన్ని సంఘాల అన్ని కులాల నాయకులు పాల్గొని సమావేశం విజయవంతం చేయడం జరిగింది

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రంగాలలో మహిళలకు పెద్దపీట

## -మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ మార్చి 7 ప్రజా జ్యోతి** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి అన్ని రంగాలలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.భగాయత్ లో నేను కార్పొరేటర్ గా ఉన్నప్పుడే కమ్యూనిటీ హాల్, క్రీడా ప్రాంగణం, రోడ్లు ఇతర అభివృద్ధి పనులకు రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయించి నట్లుగా తెలిపారు అతి త్వరలోనే పనులు సైతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభం కానున్నట్లుగా చెప్పారు.మహిళలకు మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సుమారు 50 శాతం వరకు రిజర్వేషన్లు కల్పించి పరిపాలనలో భాగస్వామ్యం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు.ఇదే కాకుండా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ స్వయం సంవృద్ధిని సాధించాలనే లక్ష్యంతో వారికి అన్ని రంగాల్లోను ప్రాధాన్యత ఇస్తున్నట్టుగా చెప్పారు.రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు కార్యక్రమంలో మేకల మధుసూదన్ రెడ్డి,సుజాత రెడ్డి స్వప్న రవళి లింగంపల్లి రామకృష్ణ సల్లా ప్రభాకర్ రెడ్డి స్వాతి రెడ్డి భగయత్ నివాసితులు మహిళలు పాల్గొన్నారు

# మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా మచ్చ బొల్లారంలో

## -మాజీ కౌన్సిలర్ సీనియర్ టిఆర్ఎస్ నాయకుడు డోలి రమేష్



**అల్వాల్ మార్చ్ 7 (ప్రజా జ్యోతి)** మచ్చ బొల్లారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని లాల్ గార్డెన్‌లోని బాలాజీ రైస్ మిల్ సమీపంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు డోలి రమేష్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సతీమణి మమత రెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. మహిళా దినోత్సవం సందర్భంగా (500) పైగా మహిళలకు శాలువా వేసి సత్కరించారు ఆర్పి లకు,ఆశా వర్కర్లకు అంగన్వాడీలకు, జిహెచ్ఎంసి, సిబ్బందికి బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. మహిళల సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్పీలు, జిహెచ్ఎంసి కార్మికులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి,హరిత, సరిత, సువర్ణ, రజిని, వనజ, భవాని, పద్మ, భాస్కర్ గౌడ్, పవన్, రాజు, నల్ల సురేష్, మహిళలు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వేసవిలోనూ నిరంతరాయ విద్యుత్: బాలానగర్‌లో టీజీఎస్‌పీడీసీఎల్ ముందస్తు చర్యలు



**బాలానగర్, మార్చి 07 (ప్రజా జ్యోతి) :**భానుడి భగభగలు మొదలవ్వకముందే నగరంలో విద్యుత్ కష్టాలు తీర్చేందుకు టీజీఎస్‌పీడీసీఎల్ నడుం బిగించింది. వేసవిలో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా మౌలిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి సారించింది. బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలకు చెక్ పెట్టేందుకు ఐడీపీఎల్ ఏఈ (ఆపరేషన్స్) మహ్మద్ అక్బర్ నేతృత్వంలోని బృందం ఇటీవల విస్తృత గ్రౌండ్ సర్వే నిర్వహించింది. లోడ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ సాంకేతిక మార్పులు చేపట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు సాగాయి. వేసవిలో ఏసీలు, కూలర్ల వినియోగం పెరగడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడి ఫ్యూజులు పోవడం, వైర్లు తెగిపోవడం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. వీటిని నివారించడానికి విద్యుత్ శాఖ 'లోడ్ బైఫురకేషన్' వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ఒకే ఫీడర్‌పై ఉన్న అదనపు భారాన్ని తగ్గించడం, పాత వైరింగ్ స్థానంలో అత్యాధునిక 'బంచ్ కేబుల్స్' ఏర్పాటు చేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఈ అక్బర్ మాట్లాడుతూ, "వేసవిలో వచ్చే ఈదురు గాలులు, అధిక వేడి వల్ల షార్ట్ సర్క్యూట్లు జరగకుండా ఈ కొత్త కేబులింగ్ వ్యవస్థ రక్షణగా ఉంటుంది. ప్రతి ఇంటికి నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును అందించడమే మా ప్రాధాన్యత," అని అక్బర్ పేర్కొన్నారు. బాలానగర్ డివిజన్ వ్యాప్తంగా జరుగుతున్న ఈ ఆధునీకరణ పనుల పట్ల స్థానిక నివాసితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వోల్టేజ్ హెచ్చుతగ్గులు తగ్గి, విలువైన ఎలక్ట్రానిక్ ఉపకరణాలు పాడవకుండా ఉంటాయని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## రాజ్యసభ సభ్యుడిగా ఎంపికైన వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన రామంతపూర్ కాంగ్రెస్ నాయకులు

**ఉప్పల్ మార్చి 7 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి ని ఉప్పల్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి ఏఎస్ రావు నగ'ర్ మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ రామంతపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు సుర్వి మురళి గౌడ్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, ఎడవల్లి నరసింహా వేం నరేందర్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# గౌతమ్ మోడల్ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





**శేరిలింగంపల్లి,మార్చ్ 07 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి, కొండాపూర్‌లోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం అంగరంగ వైభవం గా జరిగాయి. పాఠశాల విద్యార్థులు తమ తొలి విద్యా మెట్టును అధిరోహించి పై తరగతులకు వెళ్తున్న తరుణంలో నిర్వహించిన ఈ వేడుక కంటికి పండువగా సాగింది.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డీఎస్పీ రాంబాబు మాట్లా డుతూ... చిన్నారులకు చిన్న వయసులోనే ఇటువంటి ప్రోత్సాహకాలు అందించడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, క్రమశిక్షణతో కూడిన విద్యతోనే గొప్ప భవిష్యత్తు సాధ్యమని పేర్కొన్నారు. అకాడమిక్ కోఆర్డినేటర్ శివకుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర వికాసానికి పాఠశాల యాజమాన్యం తీసుకుంటున్న శ్రద్ధను కొనియాడారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్రావంతి మరియు పీపీటీ ఇన్‌చార్జ్ నళిని కొండ సమక్షంలో విద్యార్థులకు పట్టాలు మరియు ప్రశంసా పత్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు. తమ పిల్లల తొలి విజయాన్ని చూసి తల్లిదండ్రులు ఎంతో గర్వంగా,ఆనందంగా భావించారు. ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా దిలీప్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు, సభ్యులు



**కూకట్ పల్లి, మార్చి 07 (ప్రజా జ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిలీప్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు ఆధ్వర్యంలో వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు, ప్రధాన కార్యదర్శి రఘు గౌడ్, చీఫ్ అడ్వైజర్ శ్రీ రాముల వెంకటేష్, కోశాధికారి ఎస్ శంకర్ రావు దిలీప్ కుమార్ గౌడ్ కు పూలే బొకే అందించి శాలవ తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, కాలనీ ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ మాతో ఉండి సహాయం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ బాలరాజు, నాగేందర్, వాణీ, అనిత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదవారి ఆకలి తీరుస్తున్న హోప్ పౌడేషన్

## హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి,మార్చి 07 (ప్రజాజ్యోతి):** ఆకలితో ఉన్న పేదవారి కడుపునింపాలనే లక్ష్యంతో హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సుమా రు మూడు సంవత్సరాల క్రితం శనివారంనాడు చందాన గర్ లోని గంగారం. ఉడా కాలనీలోని హోప్ కార్యాలయం వద్ద అన్న వితరణ కార్యక్రమం ప్రారంభిం చారు. ఇందులో భాగంగానే ఈ శనివారం 174వ వారం హోప్ ఆద్వర్యంలో అన్న వితరణ నిర్వ హించారు.ఈ అన్న దాన కార్యక్రమంలో సుమారు 2150 మంది పాల్గొని భోజనాలు స్వీకరించారు. హోప్ చైర్మన్ అందుబాటులో లేకపోయిన వారి పిబ్బంది ఎదావిధిగా అన్నని తరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని,ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూసుక ంటున్నారని, మంచి భోజనం పెట్టి తమ కడుపు నింపుతున్న హోప్ చైర్మన్ చల్లగా ఉండాలని భో జనానికి విచ్చేసి వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వార్డు సభ్యుల 2 వ బ్యాచ్ శిక్షణ పూర్తి



**చేవెళ్ల మార్చి 07 (ప్రజా జ్యోతి):**మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) హిమబిందు ఆధ్వర్యంలో వార్డు సభ్యులకు నిర్వహిస్తున్న రెండో బ్యాచ్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తైంది. ఈ శిక్షణలో వార్డు సభ్యులకు గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, స్థానిక సంస్థల బాధ్యతలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో హిమబిందు మాట్లాడుతూ.. గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాల అమలులో వార్డు సభ్యుల పాత్ర కీలకమని తెలిపారు. శిక్షణ ద్వారా సభ్యులు తమ బాధ్యతలను సమర్ధంగా నిర్వహించగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన వసంతం



**చేవెళ్ల మార్చి 07 (ప్రజా జ్యోతి):**తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను పీసీసీ కాంపెయిన్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా చేవెళ్లలో పార్టీ ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు తెలిసింది. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించినట్లు తెలిపారు. కష్టపడి పనిచేసిన ప్రతి కాంగ్రెస్ నాయకునికి పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నట్లు వసంతం తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తా

## -టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 07 (ప్రజా జ్యోతి):** వసంత నగర్ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ బండి రమేష్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు ఆయన సాయి నగర్, సర్దార్ పటేల్ నగర్, భగత్ సింగ్ నగర్ లలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారు శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాసరావులు స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ వసంత నగర్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రస్తుతం తన దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ ను కాంగ్రెస్ నాయకులు కిలారు శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాసరావులు శాలువా కప్పి, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ పాదయాత్రలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, గాలి బాలాజీ, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, సాయిబాబు చౌదరి, నవీన్, సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారు శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాసరావు, నాయకులు గంధం రాజు, దేశల్, రంగమోహన్, గోపాల్ చౌదరి, శివ చౌదరి, మధు, రామకృష్ణ, వినోద్, రవి కొంగర, సుధాకర్, నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్ సి సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజయ్ వాటర్ ఫ్రంట్ కాలనీలో మౌలిక వసతులు లేక నిత్యం నరక యాతన

## -కాలనీలో వీధి దీపాలు, బోర్‌వెల్, రోడ్ల మరమ్మతులను చేపట్టాలని అలియాబాద్ కమీషనర్ చంద్రశేఖర్ కు విన్నవించిన కాలనీ వాసులు



**శామీర్ పేట్, మార్చి 07,(ప్రజాజ్యోతి)** అలియాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ప్రజయ్ వాటర్ ఫ్రంట్ ఫేజ్--1 కాలనీలో మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు, బోర్‌వెల్లు త్రవ్వడం, అంతర్గత రహదారుల మరమ్మతులు చేపట్టాలని కోరుతూ స్థానిక కౌన్సిలర్ యూసుఫ్ బాబా ఆధ్వర్యంలో కాలనీ యజమానుల సంక్షేమ సంఘం ప్రతినిధులు మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు.ప్రధాన రహదారి నుంచి కాలనీ ప్రవేశద్వారం వరకు వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో రాకపోకలు ప్రమాదకరంగా మారుతున్నాయని తెలిపారు. అలాగే నీటి కొరత రోజురోజుకు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో కాలనీ అవసరాలను దృష్టిలో ఉంచుకొని 3--4 బోర్‌వెల్లు త్రవ్వాలని కోరారు.2018లో వేసిన అంతర్గత రహదారులు ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు లేకపోవడంతో పలుచోట్ల దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. గత సంవత్సరం వరకు పంచాయతీకి పన్నులు చెల్లించిన కాలనీ వాసులు, ప్రస్తుతం అలియాబాద్ మున్సిపాలిటీకి ఆస్తిపన్ను చెల్లిస్తున్నామని తెలిపారు. కాలనీలో ప్రాథమిక సౌకర్యాల కల్పనపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంఘం అధ్యక్షుడు కె. రవీందర్, కార్యదర్శి ఎస్. బోస్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజాసేవలో ముందున్నవారికే జీహెచ్ఎంసి టికెట్లు

## -కూకట్ పల్లి నియోజకవర్గం వసంతనగర్ డివిజన్‌లో పాదయాత్ర
## - స్థానిక సమస్యలపై వెంటనే స్పందించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిబండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 07 (ప్రజా జ్యోతి) :** ప్రజాసేవలో నిజాయితీగా పనిచేసి ప్రజాభిమానం సంపాదించిన వారికే రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో పార్టీ టికెట్లు కేటాయించ బడతాయని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే భాగంగా ఆయన శనివారం వసంతనగర్ డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ ప్రాంతంలో స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయన శ్రద్ధగా విని, వెంటనే స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలతో నేరుగా కలిసిపోతూ వారి సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే పార్టీ నాయకుడు సాయిబాబా చౌదరి ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని బండి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. నగర అభివృద్ధి కోసం భారీ నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని పేర్కొన్నారు. హైడ్రా ఏర్పాటు కొందరికి ఇబ్బందిగా కనిపించినప్పటికీ నగరంలోని నీటి వనరులు, పార్కులు, చెరువులు, కుంటలను రక్షించడంలో ఇది కీలక పాత్ర పోషించిందని చెప్పారు. హైడ్రా చర్యల వల్ల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులు, నీటి వనరులు కాపాడబడ్డాయని వివరించారు. అలాగే అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రులు ఎన్టీ రామారావు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి వంటి నాయకుల స్ఫూర్తితోనే రేవంత్ రెడ్డి తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. అదేవిధంగా కూకట్‌పల్లిలోని ప్రముఖ నల్లచెరువును సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంతో ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశలో అడుగులు పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముక్తిధామం హిందూ స్మశానవాటిక అభివృద్ధి పనుల పరిశీలన

## - మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్





**అల్వాల్ మార్చ్7 (ప్రజా జ్యోతి)** మచ్చబొల్లారం: తుర్కపల్లి డివిజన్-190 పరిధిలో సంజీవ రెడ్డి గార్డెన్స్ సమీపంలోని ముక్తిధామం హిందూ స్మశానవాటికలో రూ.1 కోటి 90 లక్షల వ్యయంతో జరుగుతున్న అభివృద్ధి పనులను మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పైప్‌లైన్ పనులు, నీటి సదుపాయాలు, దహన వేదికలు, ధ్యాన మందిరం నిర్మాణం, కంపౌండ్ వాల్ పనులు, బోర్ సదుపాయాలు తదితర అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని జిహెచ్ ఎంసి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి సమీక్షించారు. పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ వెంకటేశ్వర్లు, డి ఈ ప్రశాంతి, ఏ ఈ రావళి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, స్మశానవాటిక కమిటీ సభ్యులు జి. ఆనంద్ రెడ్డి, రాంచందర్ రెడ్డి, లడ్డూ రెడ్డి, కృష్ణ, శంకర్, గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, సంపత్ యాదవ్, నవీన్, శ్రీశైలం యాదవ్, వెంకటేష్, దేవా తదితరులు హాజరయ్యారు. అలాగే ముక్తిధామం అభివృద్ధికి మార్గదర్శకంగా ఉండేందుకు ఆర్టీసీ కాలనీలోని స్వర్గవాటిక నమూనా స్మశానవాటికను కూడా సందర్శించి అక్కడి సదుపాయాలను పరిశీలించారు.

# జేఎన్టీయూలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

## - సీఎం రేవంత్ రెడ్డికి బండి రమేష్ స్వాగతం
## - నల్లచెరువు పార్కు ప్రారంభంపై చర్చ






**కూకట్ పల్లి, మార్చి 07 (ప్రజా జ్యోతి) :**అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జేఎన్టీయూ ప్రాంగణంలో నిర్వహించిన "స్టాండ్ విత్ హర్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళా సాధికారత, సమానత్వం, సమాజంలో మహిళల పాత్రపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు. సీఎం రేవంత్ రెడ్డికి పూల మొక్కను అందజేసి కార్యక్రమానికి ఆహ్వానించి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డికి అభివాదం తెలియజేశారు. కార్యక్రమం మధ్యలో బండి రమేష్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్య స్థానిక అభివృద్ధి అంశాలపై స్వల్ప చర్చ జరిగింది. ముఖ్యంగా కూకట్‌పల్లి పరిధిలో ఉన్న నల్లచెరువు పార్కు అభివృద్ధి పనుల గురించి ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు. సోమవారం రోజున సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా నల్లచెరువు పార్కును ప్రారంభించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు, అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు, విద్యార్థులు, పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# న్యూరోలాజికల్ సైన్సెస్‌లో డా. ఆశ్రయ్ సాయి వెంకట్ గుడ్లవల్లేటి స్మారక అవార్డు ప్రదానం

## - ఈ అవార్డు కింద 5,00,000 నగదు బహుమతి ప్రశంసాపత్రం అందజేయబడుతుంది.

**శేరిలింగంపల్లి,మార్చి 07 (ప్రజాజ్యోతి):** ప్రశో ఫౌండేషన్, గుడ్లవల్లేటి కుటుంబంతో కలిసి, న్యూరోలాజికల్ సైన్సెస్‌లో డా. ఆశ్రయ్ సాయి వెంకట్ గుడ్లవల్లేటి స్మారక అవార్డును మార్చి 12, 2026 సాయంత్రం 6:30 గంటలకు హైదరాబాద్ గచ్చిబౌలిలోని కపిల్ కావురి హబ్ (వరల్డ్ ట్రేడ్ సెంటర్)లో ప్రత్యేక కార్యక్రమంలో ప్రదానం చేయనుంది. అమెరికాలో ప్రతిష్ఠాత్మక కన్సల్టెంట్ న్యూరాలజిస్టుగా సేవలందించిన డా. ఆశ్రయ్ గుడ్లవల్లేటి వారసత్వాన్ని స్మరించుకునేందుకు ఈ అవార్డు స్థాపించబడింది. న్యూరోలాజికల్ పరిశోధనను అభివృద్ధి చేయాలనే ఆయన తపనతో పాటు వృద్ధాప్య రోగుల జీవితాలను మెరుగుపరచాలనే ఆయన అంకిత భావాన్ని గౌరవించేందుకు ఈ అవార్డును ప్రతి సంవత్సరం న్యూరోలాజికల్ సైన్సెస్ రంగంలో విశిష్టంగా సేవలందిస్తున్న భారతీయ శాస్త్రవేత్తకు ప్రదానం చేస్తారు. 2026 సంవత్సరానికి ఈ అవార్డును అందుకోనున్నవారు డా.లోకేష్ సైనీ. ఆయన జోధ్‌పూర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో పీడియాట్రిక్స్ విభాగం (పీడియాట్రిక్ న్యూరాలజీ)లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా,రీసెర్చ్ అసిస్టెంట్ డీన్‌గా, అలాగే పీడియాట్రిక్ న్యూరాలజీ ఫెలోషిప్ ప్రోగ్రామ్‌కు క్లినిషియన్ ఇన్‌చార్జ్‌గా సేవలందిస్తున్నారు. పీడియాట్రిక్ న్యూరాలజీ రంగంలో పరిశోధన మరియు క్లినికల్ సేవలలో చేసిన ఆయన విశిష్ట కృషికి గాను ఈ అవార్డుతోసత్కరించబడు తున్నారు. కార్యక్రమంలో భాగంగా డా. లోకేష్ సైనీ అవార్డు ఉపన్యాసాన్ని అందిస్తూ, భారతదేశంలో న్యూరోలాజికల్ పరిశోధన మరియు చికిత్స అభివృద్ధిలో తన అనుభవాలు మరియు పరిశోధనలపై విశ్లేషణాత్మకంగా మాట్లాడనున్నారు. ఈ అవార్డు కింద ?5,00,000 నగదు బహుమతి,ప్రశంసాపత్రం అందజేయ బడుతుంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు, పరిశోధకులు, అకడెమిక్ వర్గాల ప్రతినిధులు,వైద్య రంగానికి చెందిన ప్రముఖులు హాజరై న్యూరో లాజికల్ సైన్సెస్‌లో ప్రతిభను గౌరవించడమే కాకుండా న్యూరోసైన్స్ పరిశోధనలో కొనసాగుతున్న ఆవిష్కరణలను ప్రోత్సహించనున్నారు. ఈ కార్యక్రమానికి వైద్య వర్గాల సభ్యులు, పరిశోధకులు,విశిష్ట అతిథులను ఆహ్వానించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# కొత్త వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలి

## - అంతారం గ్రామ సర్పంచ్ రామస్వామి
## - కొత్త వాటర్ ట్యాంక్ ఏర్పాటు కోసం మిషన్ భగీరథ డిఈ హారిక కు వినతిపత్రం అందజేత



**చేవెళ్ల మార్చి 07 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామంలో పాత వాటర్ ట్యాంక్ వినియోగానికి అనుకూలంగా లేకపోవడంతో దాని స్థానంలో కొత్త వాటర్ ట్యాంక్ నిర్మించాలని సర్పంచ్ జుట్టు రామస్వామి, ఉప సర్పంచ్ వెంకటేష్ బాబు మిషన్ భగీరథ డీఈ హారికను కలిసి వినతిపత్రం అందజేశారు. వేసవి కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, అందుకే వెంటనే కొత్త ట్యాంక్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. ప్రజలకు తాగునీటి సరఫరా అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నామ శ్రీకాంత్, వార్డు సభ్యుడు ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున పాల్గొన్న ముస్లిం సోదర సోదరీమణులు
## -- విజయవంతమైన ఇఫ్తార్ విందు
## బోయిన్‌పల్లిలో టీం బబ్లు ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు



**బోయిన్‌పల్లి, మార్చి 7 (ప్రజా జ్యోతి):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని బోయిన్‌పల్లి ప్రాంతంలో టీం బబ్లు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. రంజాన్ సందర్భంగా ముస్లింలు ఉపవాసం ముగించే సమయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా కొనసాగుతూ వస్తోంది. ఈ సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రార్థనలు నిర్వహించి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, టీం బబ్లు సభ్యులు బబ్లు, అమీర్, సమీర్, అల్తాఫ్, నాజర్, సోయల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బాబా సాహెబ్ మసీద్ పెద్దలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములయ్యారు. రంజాన్ మాసం శాంతి, సౌహార్దానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు.

## మహిళా దినోత్సవం కార్యక్రమములో పాల్గొన్న కేటీ రామారావు

### - చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి ఆధ్వర్యంలో



**శేరిలింగంపల్లి, మార్చ్ 07 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, చందానగర్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు సబిత ఇంద్ర రెడ్డి,సునీత లక్ష్మారెడ్డి,శేరిలింగంపల్లి బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి మాధవరం కృష్ణ రావు,ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలను ఆయన ఘనంగా సన్మానించారు.కే టీ అర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడటం చాలా అవసరం.వారిని బలపరచడం సమాజం మొత్తం బాధ్యత. అమ్మాయిలు తమ కాళ్ల మీద తాము నిలబడితే.వాళ్లకు వచ్చే గౌరవం వేరు, ఆ స్వాతంత్ర్యం వేరు! వేరు అని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజక వర్గం నాయకులు, కార్యకర్తలు,ముఖ్యంగా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భూ సర్వే మోడల్ గ్రామాలుగా నౌలయపల్లి, అంతారం ఎంపిక

### - చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య



**చేవెళ్ల మార్చి 07 (ప్రజా జ్యోతి):** భూ భారతి భూ సర్వే కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల మండలంలోని నౌలయపల్లి, అంతారం గ్రామాలను మోడల్ గ్రామాలుగా ఎంపిక చేసినట్లు తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. శనివారం నౌలయపల్లి గ్రామం లో భూభారతి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. కొత్తగా మోడల్ గ్రామాలుగా ఎంపిక చేయడం ద్వారా భూముల సరిహద్దులు, యాజమాన్య వివరాలను సర్వే చేసి డిజిటల్ రికార్డులుగా నమోదు చేయడం ప్రారంభమవుతుంది. గ్రామ సభలను ఏర్పాటు చేసి గ్రామస్థాయిలో సమస్యలు, అవసరాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకునే విధంగా పని చేస్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి, భూ ఆధారిత సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం కోసం భూ సర్వే ప్రాజెక్ట్ ముఖ్యంగా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. అనంతరం తహసిల్దార్ కృష్ణయ్య ను సర్పంచ్ ఉప సర్పంచ్ శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత మరియు సామాజిక సమానత్వమే లక్ష్యంగా ప్రతి మహిళా సోదరి ముందడుగు వేయాల



ని తెలంగాణ ఉద్యమకారిణి, అఖిల భారత యాదవ మహాసభ మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి దుర్గా మాధవి యాదవ్ పిలుపుని చ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. నాటి తెలంగాణ ఉద్య మ స్ఫూర్తితోనే నేడు మహిళల హకు ్కల రక్షణకు ప్రతి ఒక్కరూ పునర ంకితం కావాలని కోరారు .?కు లమతాలకు అతీతంగా మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే నిజమైన సామాజిక వికాసం సాధ్యవ ్ని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా మేడ్చల్ జిల్లాలోని మహిళల సమస్యల పరిష్కా రానికి, వారికి ప్రభుత్వ పథకాలు మరియు ఉపాధి అవకాశాలు అందేలా తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. మహిళల ఆత్మగౌరవం కోసం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతానని, ఈ ప్రయాణంలో మహిళలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని శ్రీమతి దుర్గా మాధవి యాదవ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.?ఇట్లు,శ్రీమతి దుర్గా మాధవి యాదవ్తెలంగాణ ఉద్యమకారిణి ఢ మహిళా అధ్యక్షురాలు,అఖిల భారత యాదవ మహాసభ, మేడ్చల్ జిల్లా.

## పారిశుద్ధ పరిరక్షణలో మహిళా కార్మికుల పాత్ర కీలకం

### -అలియాబాద్ మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి



**శామీర్ పేట్, మార్చి 07,(ప్రజాజ్యోతి)** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా మహిళా పారిశుద్ధ కార్మికులకు అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి కార్మికులకు శాలువా కప్పి,ఘన సత్కారం చేశారు. శనివారం 99రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అలియాబాద్ మున్సిపాలిటీలోనీ లాల్ గడి మలక్ పేట్ లో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, మజీద్ పూర్ వార్డు కార్యాలయంను శుభ్రపరిచి, కార్యాలయంలోని వినియోగంలో లేని వస్తువులను తొలగించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పరిశుద్ధ పరిరక్షణలో మహిళా కార్మికుల పాత్ర కీలకమన్నారు. ప్రతీ రోజు మున్సిపాలిటీలో చెత్తాచెదారాలను సేకరిస్తూ పరిశుభ్రత వాతావరణాన్ని నెలకొల్పుతున్నారన్నారు. అట్టివారిని గౌరవించాల్సిన బాధ్యత తమపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ చంద్రశేఖర్, వైస్ ఛైర్ పర్సన్ మాలతి మాధవ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు సరసం వనజ, జశ్వంత్ రెడ్డి, ఇంచార్జి రెవిన్యూ అధికారి వేణుగోపాల్, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో సైబరాబాద్ మహిళా పోలీసుల ప్రతిభ





**శేరిలింగంపల్లి, మార్చ్ 07 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మహిళా పోలీసులు వీధి నిర్వహణలో తమ ప్రతిభ,అంకితభావంతో గుర్తింపు పొందుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలోనే కాకుండా,అధికారిక కార్యక్రమాల్లోనూ తమదైన ముద్ర వేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.క్రమశిక్షణకు నిదర్శనం..అక్టోబర్ 21న నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా, మహిళా పోలీస్ అధికారులు క్రమశిక్షణతో కూడిన పరేడ్‌లో పాల్గొని అమరవీరులకు ఘన నివాళు లర్పించారు. ఈ కవాతులో వారు ప్రదర్శించిన ఏకాగ్రత, సమన్వయం, వృత్తిపరమైన అంకితభావం పరేడ్‌కు మరింత గౌరవాన్ని చేకూర్చింది. నగరానికి విచ్చేసే జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులకు ఇచ్చే 'గార్డ్ ఆఫ్ హానర్', వారి సమయపాలన, బాధ్యతాయుతమైన విధి నిర్వహణకు అద్దం పడుతోంది.అప్రమత్తమైన భద్రత...కేవలం పగటి విధులతోనే పరిమితం కాకుండా, మహిళా పోలీసులు రాత్రి సమయాల్లోనూ అత్యంత అప్రమత్తతతో సెంట్రీ విధులను నిర్వర్తిస్తున్నారు. కమిషనరేట్ పరిధిలోని కీలక ప్రాంతాలు, కార్యాలయాల వద్ద నిరంతరం కాపలా కాస్తూ నగర భద్రతా వ్యవస్థలో తమవంతు కీలక పాత్ర పోషిస్తున్నారు.సృజనాత్మకతలోనూ...వృత్తిపరమైన బాధ్యతలతో పాటు, హోం గార్డ్స్ వార్షికోత్సవం వంటి అధికారిక కార్యక్రమాల్లో మహిళా పోలీసులు వ్యాఖ్యాతలుగా వ్యవహరిస్తూ తమలోని సృజనాత్మకతను ప్రదర్శిస్తున్నారు. సభలను సమర్థవంతంగా నడిపిస్తూ, తమ వాగ్ధాటితో కార్యక్రమ నిర్వహణను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు.సీపీ ప్రత్యేక అభినందనలు..ప్రతిష్టాత్మక 'మిస్ వరల్డ్' పోటీల బందోబస్తు విధుల్లో మహిళా పోలీసులు ప్రదర్శించిన అత్యుత్తమ పనితీరును పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా కొనియాడారు. క్లిష్టమైన పరిస్థితుల్లో వారు చూపిన అంకితభావాన్ని గుర్తిస్తూ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉన్నతాధికారుల నుంచి అందుతున్న ఈ గుర్తింపు, ఇతర మహిళా సిబ్బందికి స్ఫూర్తినిస్తోంది.సీపీఆర్‌తో ప్రాణ రక్షణవిధి నిర్వహణలో మహిళా పోలీసులు కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, ప్రాణదాతలుగానూ నిలుస్తున్నారు. పరిగి నుంచి విధులకు హాజరయ్యేందుకు వెళ్తున్న ముగ్గురు ఏఆర్ మహిళా కానిస్టేబుళ్లు దీపశ్రీ, వనజ, పద్మలు ప్రమాద స్థలిలో చూపిన చొరవ అభినందనీయం ప్రమాదానికి గురైన బస్సు వెనుక ప్రయాణిస్తున్న వీరు, ఘటన జరిగిన ఐదు నిమిషాల్లోనే అక్కడికి చేరుకున్నారు. క్షణమాత్రం ఆలస్యం చేయకుండా, మరో ఏడుగురు కానిస్టేబుళ్లతో కలిసి మొత్తం 11 మంది క్షతగాత్రులకు సీపీఆర్ నిర్వహించి, వారి ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించారు. బాధితులు స్పృహలోకి రాగానే వెంటనే వారిని ఆస్పత్రులకు తరలించారు.గాయాలను లెక్కచేయని పోలీస్ ఉక్కు సంకల్పంఇటీవల చేవెళ్ల బస్సు-టిప్పర్ ఢీకొన్న ఈ ఘటనలో పోలీసులు గాయాలను సైతం లెక్కచేయకుండా సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. చేవెళ్ల, వికారాబాద్, పరిగి సబ్ డివిజన్ల నుంచి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్ నియంత్రిస్తూనే, ప్రమాదంలో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీశారు. ఫైర్ సిబ్బందితో కలిసి వెల్డింగ్ కట్టర్ల సాయంతో బస్సు రాడ్లను తొలగించి బాధితులను కాపాడారు. ఈ క్రమంలో పలువురు మహిళా పోలీసులు కు స్వల్ప గాయాలయ్యాయి.సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రాణాలు కాపాడిన మహిళా పోలీసుల సేవాదృక్పథాన్ని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

# గ్రామ అభివృద్ధిలో సర్పంచ్, వార్డు సభ్యులదే కీలకపాత్ర

**-శంషాబాద్ ఎంపీడీవో మున్ని**

**-శంషాబాద్ లో ఐదు రోజులపాటు గ్రామ వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు ముగిశాయి**

**- శిక్షణ తరగతులలో వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేసిన ఎంపీడీవో మున్ని**



**రాజేంద్రనగర్, మార్చి 07 (ప్రజా జ్యోతి)** గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్, వార్డు సభ్యులదే కీలక పాత్ర అని శంషాబాద్ ఎంపీడీవో మున్ని పేర్కొన్నారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని గ్రామపంచాయతీ నూతన వార్డు సభ్యులుగా ఎన్నికైన వారికి శంషాబాద్ లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఐదు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. శిక్షణ తరగతుల్లో పాల్గొన్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు శంషాబాద్ ఎంపీడీవో మున్ని అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సర్పంచి వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు వచ్చిన అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా కృషిచేయాలన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ దీపాలు ఇలాంటి మౌలికవస్తులు కల్పించాలన్నారు. వేసవికాలంలో గ్రామంలోని ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా అవసరమైన నూతన పైపులైన్లను ఏర్పాటు ఏర్పాటు చేసి సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. గ్రామంలో ముఖ్యంగా పారిశుద్ధ్యనికి పెద్దపీట వేయాలని, ప్రతి ఇంటి నుంచి తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీ చెత్త బండిలో నే వేసుకుని డంపింగ్ యార్డ్ కు తరలించారు. గ్రామంలో రోడ్డుపై, ఇండ్ల మధ్య గాని ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చూసుకోవాలని, ఒకవేళ చెత్త వేస్తే జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎంపీఓ రమేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి

### - చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి




**చేవెళ్ల మార్చి 07 (ప్రజా జ్యోతి):** మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండి తమ ప్రతిభను చాటాలని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి అన్నారు. ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి,15 వ వార్డు కౌన్సిలర్, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా పౌల్ట్రీ రంగంలో కూడా మహిళలు ముందుకు వచ్చి విజయాలు సాధించాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎంపీ సతీమణి గడ్డం సీతారంజిత్ రెడ్డి, ఐపిఈఎంఏ ప్రెసిడెంట్ ఉదయ్ సింగ్ బయస్, పలువురు మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీరప్ప గడ్డ లో 27 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులు

**-మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా పర్యవేక్షణ**

**-ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మాజీ కార్పొరేటర్ బన్నాల గీత**



**ఉప్పల్ మార్చి 7 ప్రజా జ్యోతి** చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్లోని బీరప్ప గడ్డ ప్రాంతంలోని సత్యనారాయణ కిరాణా షాప్ పక్కన ఉన్న వీధులలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లోని అన్ని ప్రాంతాలలో సాంక్షన్ అయిన సిసి రోడ్డు పనులను దశలవారీగా కాంట్రాక్టర్ల ద్వారా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, పెండింగ్ లో ఉన్న శాంక్షన్ కానీ మిగతా పనులను కూడా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని తెలుపుతూ సిసి రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ వర్క్ ఆర్డర్ కాపీలో ఉన్న అన్ని అంశాలను పరిగణంలోకి తీసుకోవాలని రోడ్డు నిర్మాణ సమయంలో ఖచ్చితంగా 4.5 మీటర్ల వెడల్పుని రోడ్డు నిర్మాణం చేయాలని, అవకాశం లేని సందర్భాన రోడ్డు పొడవును పెంచాలని అదేవిధంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, బస్తీ వాసులకు రోడ్డు నిర్మాణ సమయాన ఎటువంటి ఆసౌకర్యం కలగకుండా, రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అదేవిధంగా జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు రోడ్డు నిర్మాణ సమయంలో పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని, వారు అధికారులను కోరడం జరిగింది.కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు కోకొండ జగన్, ఎద్దుల కొండల్ రెడ్డి, ముద్ధం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్,,శ్యామ్,బాలు, బీరప్ప గడ్డ వాసులు సత్యనారాయణ, ఆనంద్, ఇంద్రసేనారెడ్డి, శ్రీను,మురళీ,నరేష్, జ్యోతి,తరభై, శకుంతల, మనమ్మ అనిత, మొదలగువారు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కార్మికులకు చీరల పంపిణీ

**- మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్**



**అల్వాల్ మార్చ్ 7 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం డివిజన్ భూదేవి నగర్ లో మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మున్సిపల్ కార్మికులు అంగన్వాడి కార్యకర్తలకు కేక్ తినిపించారు ఎమ్మెల్యే దంపతులు. అనంతరం మున్సిపల్ కార్మికులు అంగన్వాడీ ఆశా కార్యకర్తలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మమత మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కార్మికులు ఆశ అంగన్వాడీలను మహిళా దినోత్సవ సందర్భంగా సత్కరించడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ మహిళలను మహిళలను గౌరవిస్తూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వెంకటాపురం డివిజన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం కూడా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులు పాల్గొనడం సంతోషంగా ఉందని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశారాణి, రమాదేవి, కల్పన, స్వప్న, పద్మావతివెంకటాపురం డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాలనీల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చంపాపేట డివిజన్ పరిధిలోని పద్మనగర్,న్యూ పద్మనగర్ కాలనీల నందు స్థానిక నాయకులు,అధికారులచే కలిసి పర్యటించి పలు సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం చుట్టుపక్కల కాలనీవాసులు ఉదయ్ నగర్,సామ సరస్వతి కాలనీ,క్రాంతి నగర్,ఏం.ఆర్.ఆర్.కాలనీ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ మీ యొక్క కృషితో పద్మనగర్ ప్రధాన రహదారి నుంచి సామ సరస్వతి నగర్ కాలనీ వరకు బాక్స్ డ్రైన్స్ నిర్మాణ పనులు తుదిదశకు చేరుకోవడం జరిగింది అని గుర్తు చేశారు.అలాగే గతంలో పద్మనగర్ కాలనీ ప్రధాన రహదారి నుండి నుంచి రాంరెడ్డి చికెన్ షాప్ వరకు సీ.సీ.రోడ్డు నిర్మించడం జరిగింది అని గుర్తు చేశారు.అలాగే ఇప్పటి వరకు పూర్తి అయిన బాక్స్ డ్రైన్స్ ప్రదేశంలో నూతన సీ.సీ.రోడ్లు మంజూరు చేయాలని మిమ్మల్ని గతంలో కోరిన వెంటనే మీరు వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో నూతన సీ.సీ.రోడ్డు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేయడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే సబ్ రోడ్ల నందు రోడ్డు వేసేముందు సరిఅయిన ఎత్తుపల్లాలు చూసుకొని రోడ్డు వేయాలని కోరారు.మరియు చుట్టుపక్కల కాలనీల యందు సీ.సీ.రోడ్లు మంజూరు అయిన నేపథ్యంలో కొన్ని గల్లీల నందు కరెంటు స్తంభాలు రోడ్డు మధ్యలో ఉన్న నేపథ్యంలో వాటిని పక్కకు జరిపిన అనంతరం రోడ్లు వేయాలని సుధీర్ రెడ్డి గారికి సూచించారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు సహయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.గతంలో చిన్నపాటి వర్షానికి మీ యొక్క చుట్టుపక్కల కాలనీలు జలమయమయ్యేవి అని గుర్తు చేశారు.మళ్ళీ అలాంటి పరిస్థితులు రావొద్దని దూరదృష్టితో ఆలోచించి ఎన్ని ఆటంకాలు వచ్చిన ఎస్.ఎన్.డీ.పీ.పనుల్లో భాగంగా బాక్స్ డ్రైన్స్,ట్రంక్ లైన్స్ నిర్మించి వరదనీటి సమస్యల నుంచి విముక్తి కలిగించడం జరిగింది అని గుర్తు చేశారు.ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు.దాదాపు 95% బాక్స్ డ్రైన్స్ పనులు పూర్తి కావడం జరిగింది అని,అతి త్వరలోనే పూర్తి స్థాయిలో పనులు చేయడం జరుగుతుందని తెలిపారు.ఇట్టి పనులు సకాలంలో పూర్తి అయిన తర్వాత మిగిలిపోయిన ప్రదేశంలో సీ.సీ.రోడ్లు వేయడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు.అలాగే కొన్ని కాలనీల నందు సీ.సీ.కెమెరాలు,డ్రైన్స్ తదితర పనులు చేయాలని కోరిన నేపథ్యంలో దశలవారీగా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు శ్రీనివాస్,భవ్య,ఎలక్ట్రిసిటీ అధికారులు శ్రీనివాస్ మరియు నాయకులు సుంకోజు కృష్ణమాచారి,ఓరుగంటి వెంకటేష్,డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి,చీర శ్రీనివాస్,రవిముదిరాజ్,గండికోట శ్రీనాద్,సదానంద్ రెడ్డి,మల్లేష్ గౌడ్,ఉమ మహేశ్వర్,చలమల యాదిరెడ్డి,సత్తి రెడ్డి,బొంబాయి,సురేందర్ రెడ్డి,రాజశేఖర్,రమాదేవి,కల్పన చుట్టుప్రక్కల కాలనీవాసులు జయవర్ధన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,అల్లంపల్లి శ్రీనివాస్,శ్రావణ్ కుమార్ రెడ్డి,అమరేందర్ సాగర్,అనంతరెడ్డి,నర్సింహా ముదిరాజ్,మహిపాల్ రెడ్డి,ఆనంద్,దివాకర్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్లో మహిళా దినోత్సవ వేడుకలు




**చేవెళ్ల మార్చి 07 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ పరిధిలోని 8 వ వార్డు పామెన శివారులోని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలు స్వాతంత్ర్య సమరయోధులు, శాస్త్రవేత్తలు, సంఘ సంస్కర్తలు, డాక్టర్లు, రాజకీయ నాయకుల వేషధారణలో పాల్గొని ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అత్తెల్లి శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ రేహానా మాట్లాడుతూ... మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులకు శిక్షణ అవగాహన



**యాచారం, మార్చి 7 (ప్రజాజ్యోతి):** ఎంపీడీవో రాధా రాణి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద శనివారం వార్డు సభ్యులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అయ్యవారిగూడెం, చింతపట్ల చౌదర్పల్లి ధర్మాన్నగూడెం గడ్డ మల్లయ్య గూడా గుణగల్ కేసు తండా కొత్తపల్లి కురుమిద్ద మల్టీజ్ గూడెం, మాల్ మంతన్ గౌరెల్లి గ్రామాల బ్యాచ్ - 1 వార్డు సభ్యులకు శిక్షణను ఇచ్చారు. తడి పొడి చెత్త, ఇంటి పన్నుల వసూళ్లు, మద్యపాన నిషేధం వంటి ఇతర పలు అంశాలపై శిక్షణను ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు బహుకరించారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, సూపరింటెండ్ శైలజ, వార్డు సభ్యులు, మండల కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# దశల వారీగా మున్సిపాలిటీ అభివృద్ధి

**-అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి**



**శామీర్ పేట్, మార్చి 07,(ప్రజాజ్యోతి)** దశల వారిగా అలియాబాద్ మున్సిపాలిటీనీ అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధి 5వ వార్డులోని లాల్ గడి మలక్ పేట్ లో మున్సిపల్ జనరల్ నిధులు రూ. 7.50లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు చైర్ పర్సన్,స్థానిక కౌన్సిలర్ల తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటీ లోని అన్ని వార్డులకు సమ ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ శ్రీమతి కన్ రెడ్డి మాలతి మాధవ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ కె.చంద్ర శేఖర్, వార్డు కౌన్సిల్లర్లు గాదె వెంకటేష్,గుర్కా కుమార్, కైరా గణేశ్, తాళ్ల స్వప్న, ఏఈఈ శ్రీమతి సనా షాహీన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పై సిపిఐ పోరాటం

**-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. యేసు రత్నం.**
**సిపిఐ నిరసన దీక్ష.**
**-సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.**




**కుత్బుల్లాపూర్ మార్చ్ 7(ప్రజా జ్యోతి )**జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో ప్రజా సమస్యల పై పోరాటం అనే నినాదంతో ప్రగతి నగర్ సర్కిల్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ నిరసన దీక్షను పాలభిందెల శ్రీనివాస్, పొన్నకంటి దస్తగిరి తో సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు చేయించగా ముఖ్య అధితిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. యేసు రత్నం హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రజా సమస్యల పై సిపిఐ పోరాటం అనే నినాదంతో నిరసన దీక్ష నిర్వహించము అని తెలిపారు. నిజాంపేట్ సర్కిల్లో అంబీర్ చెరువు, తూర్క చెరువు, బైన్ చెరువు, పాపయ్య కుంట, కొత్త కుంట మొదలైన వాటిలో గుర్రపు డెక్కలు పెరగడం వల్ల వాటిని ఆసరా చేసుకొని దోమలు విపరీతంగా ప్రజల పై దాడి చేస్తున్నాయి అని గుర్తు చేశారు. కనుక ముందు గుర్రపు డెక్కలను తొలగించి తరువాత దోమలను నివారించాలి అని అన్నారు. అలాగే నిజాంపేట్ సర్కిల్ పరిధిలో రోడ్లు , డ్రైనేజ్ పెండింగ్ పనులు పూర్తి చేయకపోవడం చాలా బాధాకరం అని దాని వల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతుంది అని అన్నారు. కనుక వెంటనే రోడ్లు, డ్రైనేజ్ పనులు పూర్తి చేయాలి అని అన్నారు. బస్తీ దావఖానాలలో డాక్టర్లు, నర్సుల కొరత వల్ల నిరూపయోగముగా వున్నాయి అని వాటిని ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఎండ కాలం వచ్చింది కనుక ప్రజలకు మంచి నీటి కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తొంబై శాతం అక్షరాస్యత గల నిజాంపేట్ సర్కిల్లో గ్రంధాలయం లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. గ్రామపంచాయితీగా ఉన్న నాటి నుండి ప్రతి సంవత్సరం ఇంటి పన్నులో గ్రంధాలయనికి పన్ను కట్టుకునే ప్రభుత్వాలు, అధికారులు ముక్కు పిండి పన్ను వసూలు చేశారు తప్ప గ్రంధాలయం కట్టాలని ఆలోచించలేదు అని గుర్తు చేశారు. కనుక వెంటనే గ్రంధాలయం ఏర్పాటు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. అలాగే జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలనీ, బాచుపల్లి మండల తహసీల్దార్ కార్యాలయనికి నలుగురు ప్రజల సమస్యలను చెప్పుకోవడానికి వెళ్తే కనీసం కూర్చోడానికి స్థలం లేక పాత బాచుపల్లి గ్రామపంచాయితీ కార్యాలయని వాడుతున్నారు. కనుక వెంటనే తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. అలాగే నిజాంపేట్ సర్కిల్లో పని చేసే మున్సిపల్ కార్మికుల, చెత్త బండి నడిపే కార్మికుల, చిరు వ్యాపారుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలనీ వారు డిమాండ్ చేశారు. వెంటనే పై సమస్యలు పరిష్కారం చేయకపోతే నిజాంపేట్ సర్కిల్, రెవిన్యూ కార్యాలయాలు ముట్టడి చేస్తాము అని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత మేకల. నాగేష్, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు జీ.కృష్ణ, ఆశి. యాదయ్య, బ్రహ్మానందం, కేశవులు, ప్రకాష్ , నాగేష్, శివ, కృష్ణ, గంగన్న, పి. సింధూరి, పి. కవిత తదితరులు పాల్గొన్నారు.

## చట్టం కాపాడుకునేలా పోరాటాలకు సన్నద్ధం కావాలి

### తెలంగాణ వ్యకాసం జిల్లా అధ్యక్షులు అంజయ్య



**యాచారం, మార్చి 7 (ప్రజాజ్యోతి):** తమ్మలోనిగుడలో ఉపాధి హామీ కూలీల పనుల్ని తెలంగాణ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు పి అంజయ్య సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో కూలీలు షిఫ్టుల వారిగా పనులు నిర్వహిస్తూ ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. ఈ క్రమంలో క్రమం తప్పకుండా కూలీలు అందరికీ పనులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజివిక మిషన్ చట్టాన్ని తెచ్చి (విబిజి రామ్ చట్టం) ఎంజిఎన్ఆర్ఇజిఎస్ – 2005 చట్టాన్ని రద్దు చేసే కుట్ర పన్నుతుందన్నారు. ఉపాధి హామీ చట్టం ఏర్పడ్డాక కూలీల వలసలు తగ్గాయని కొంతమేర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిందన్నారు. ఇలాంటి చట్టాన్ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం జీర్ణించుకోలేకే పేదలకు అండగా ఉన్న ఉపాధి హామీ చట్టం పేరు మార్చేలా కుట్ర పన్నుతుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడం కోసం కూలీలంతా పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## మల్కాజిగిరి కమిషనరేట్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**ఉప్పల్, మార్చి 7 ప్రజా జ్యోతి** అంతర్జాతీయ మహిళా దినోత్సవశీ సందర్భంగా మల్కాజ్గిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఉప్పల్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మల్కాజ్గిరి పోలీస్ కమిషనరేట్ చెందిన వివిధ విభాగాల మహిళా పోలీస్ అధికారులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీఎస్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని పట్టుదల, అంకితభావంతో మహిళలు ప్రతి రంగంలో విజయాలను సాధిస్తున్నారని, పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో మహిళలకు గౌరవం ఇవ్వడం ముఖ్యమని నేటి రోజుల్లో మహిళలు అనేక రంగాల్లో నాయకత్వ బాధ్యతలు చేపడుతున్నారని ఆయన చెప్పారు. మహిళ పోలీస్ సిబ్బంది ధైర్యంగా నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ వ్యక్తిగత జీవితాన్ని కూడా సమతుల్యం చేసుకోవాలని సూచించారు. మల్కాజ్గిరి కమిషనరేట్ లో మహిళా సిబ్బంది లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్ మహిళల భద్రత వంటి విభాగాల్లో సమర్థంగా పనిచేస్తున్నారని అలాగే గృహహింస వంటి సమస్యల బాధితులకు సహాయం అందిస్తున్నారని కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యం పోషకాహారం, ఆర్థిక నిర్వహణ, మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై నిపునులు సెమినార్లు నిర్వహించారు. పలువురు డీసీపీలు మహిళా పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అవినీతి అధికారుల అక్రమ నిర్మాణాలపై ఆరా తీస్తున్న ఏసీబీ అధికారులు

**శేరిలింగంపల్లి, మార్చ్ 07 (ప్రజాజ్యోతి):** జిహెచ్ఎంసి యాక్ట్ 155 చట్టం కింద ఎంతమంది ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు.. వారి వివరాలను తెలుసుకొని... అందులో బిల్డర్లు ఎంతమంది... బిల్డర్ లకు సహకరిస్తున్న అధికారులు ఎంతమంది అనే విషయంపై ఏసీబీ అధికారులు ప్రస్తుతం ఆరా తీస్తున్నారు... ప్రజల ఆరోపణలు కచ్చితంగా రుజువైతే వారిపై చట్టపరంగా వారిపై కేసు నమోదు చేస్తామని ఏసీబీ అధికారులు తెలిపిన విశ్వసనీయ సమాచారం... సైబరాబాద్ మునిసిపల్ కమిషనరేట్(సీఎం సి) పరిధిలోనే కాకుండా ఇతర పరిధిలలో కూడా ఏసీబీ రైడ్స్ ని ప్రారంభించారు ఏసీబీ అధికారులు.. అంతేకాకుండా ఆయా పరిధిలలో ఎంతమంది బిల్డర్స్ అక్రమంగా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ నిర్మిస్తున్న వారి చిట్టాను.. వారికి సహకరిస్తున్న వారి చిట్టాను కూడా తయారు చేస్తున్నారు. వారికి పర్మిషన్ ఎంత ఉంది అక్రమంగా ఎంత దండి కొడుతున్నారు.. ప్రభుత్వ ఖజానాకు అనే విషయం.. జిహెచ్ఎంసి – యాక్ట్=155 పైన ఏసీబీ అధికారులు వివరాలు సేకరిస్తున్నారని విశ్వసనీయ సమాచారం...

# హయత్‌నగర్‌లో ఘనంగా వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ

**కుత్బుల్లాపూర్ మార్చి 7(ప్రజా జ్యోతి )** హైదరాబాద్వడ్డెర సమాజానికి ఆదర్శప్రాయుడైన వడ్డే ఓబన్న త్యాగాలు, పోరాట స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మరిచిపోలేమని జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్ అన్నారు. ఈ కార్యక్రమానికి జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లెపు శివకుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బోదాసు రవి ముఖ్య అతిథులుగా పాల్గొని, జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్ ఆదేశాల మేరకు హైదరాబాద్ హయత్‌నగర్‌లో స్థానిక వడ్డెర సంఘం నాయకుల ఆహ్వానం మేరకు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వడ్డెర సమాజ చరిత్రలో వడ్డే ఓబన్న ఒక గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు. సమాజ హక్కులు, గౌరవం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు.వడ్డెర సమాజానికి గుర్తింపు తీసుకురావడం, సమాజ ఐక్యతను బలోపేతం చేయడం కోసం వడ్డే ఓబన్న చేసిన కృషి ఎంతో గొప్పదని నాయకులు వివరించారు. సమాజంలో వెనుకబడిన వర్గాల



అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం నేటికీ ప్రామాణికంగా నిలిచిందన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొడగంటి కృష్ణయ్య, మామిడాల వెంకటేష్, ఎత్తరి భీమ్ రాజ్, బోదాస్ మారి, బోదాస్ విజయ్ తదితర వడ్డెర సంఘం నాయకులు, వడ్డెర బంధువులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో

# అల్వాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**- మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**

**అల్వాల్ మార్చ్ 7 (ప్రజా జ్యోతి)**అల్వాల్ సర్కిల్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్వాల్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శాంతి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి మమతతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబం నుంచి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళల సేవలు ఎంతో గొప్పవని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మహిళల సాధికారతతోనే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, సతీమణి మమత మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్వాల్ డివిజన్ పరిధిలోని ఆశా కార్యకర్తలు, ఆర్పీలు, అంగన్వాడీ సిబ్బంది, మున్సిపల్ పరిశుభ్రత కార్మికులు మరియు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు ఆటపాటలతో ఉత్సాహంగా కార్యక్రమాన్ని జరుపుకుంటూ మహిళా దినోత్సవాన్ని ఆనందంగా




నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళల సేవలను గుర్తిస్తూ వారికి అభినందనలు తెలియజేశారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, పిల్లల సంరక్షణ కోసం పనిచేస్తున్న ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది మరియు ఇతర మహిళా కార్మికుల సేవలు సమాజానికి ఎంతో అవసరమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్, స్థానిక బీఆర్ఎస్ ?

# రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

- నాగర్‌గూడ ఈసీ వాగులో అడ్డుఅదుపు లేకుండా తవ్వకాలు
- అర్ధరాత్రి జేసీబీలు, టిప్పర్లతో అక్రమ రవాణా
- అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు










**చేవెళ్ల, మార్చి 07 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని నాగర్‌గూడ సమీప ఈసీ వాగులో ఇసుక మాఫియా రెచ్చిపోతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా వాగులో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపి భారీగా తరలిస్తున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అండదండలతోనే ఈ అక్రమ రవాణా సాగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికుల కథనం ప్రకారం రాత్రి 10 గంటలు దాటితే వాగు పరిసర ప్రాంతాల్లో జేసీబీలు, టిప్పర్లు, ట్రాక్టర్ల శబ్దాలు వినిపిస్తుంటాయి. జేసీబీలతో ఇసుక తవ్వి టిప్పర్లు, ట్రాక్టర్ల సాయంతో వాగు గట్టుపై పెద్ద ఎత్తున డంపులు చేసి అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ అక్రమ తవ్వకాలతో ఒక్క రాత్రికే లక్షల రూపాయలు సంపాదిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇసుక మాఫియా దందా కారణంగా పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటోందని, భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. వాగు పరిసర ప్రాంతాల్లోని రైతుల భూములు ప్రవాహానికి కోతకు గురయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పేదలు ఇల్లు నిర్మించుకునేందుకు ఇసుక అందని ద్రాక్షగా మారిందని అంటున్నారు. నాగర్‌గూడ ప్రాంతంలో ఒక లోడు ఇసుక రూ.3 వేల నుంచి, చేవెళ్ల--షాబాద్ ప్రాంతాల్లో రూ.12 వేల నుంచి రూ.15 వేల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం.

**రిపోర్టర్‌పై దాడి యత్నం**

శనివారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో అక్కడి ఇసుక డంపులను చిత్రీకరిస్తున్న రిపోర్టర్లను ఇసుక మాఫియా దళారుడు సయ్యద్ అజీమ్ (తండ్రి ఖలీల్) కారుతో వెంబడించి దాడి చేసేందుకు యత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. టీజీ 12 ఏ 1772 నంబర్ కారులో వెంబడించి బెదిరింపులకు పాల్పడినట్లు తెలిపారు. నాగర్‌గూడ టౌన్‌లోని 9 బావార్చి వద్ద నిలిపి ప్రశ్నించగా దుర్భాషలాడినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై షాబాద్ తహసీల్దార్ అన్వర్, సీఐ కాంతారెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇసుక మాఫియా దందాను అరికట్టి దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**నిఘా వైఫల్యం**

అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇసుక మాఫియా దందా పెరిగిపోతోందని స్థానికులు విమర్శిస్తున్నారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# డీలక్స్ బస్సు డీలా..!

## - అనంతగిరి ఘాట్ ఎక్కలేని డీలక్స్ బస్సు
## - కాలినడకన గుట్ట ఎక్కిన ప్రయాణికులు

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 7 (ప్రజా జ్యోతి):** అనంతగిరి ఘాట్ రోడ్డుపై ఆర్టీసీ డీలక్స్ బస్సు మధ్యలోనే నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పిల్లలు, వృద్ధులు సహా పలువురు ప్రయాణికులు సుమారు మూడు కిలోమీటర్ల ఘాట్ రోడ్డును కాలినడకన ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. శనివారం తాండూర్ నుంచి బయలుదేరిన ఆర్టీసీ డీలక్స్ బస్సు అనంతగిరి ఘాట్ ఎక్కే సమయంలో అకస్మాత్తుగా డీలా పడింది. బస్సు ముందుకు కదలకపోవడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. పరిస్థితిని గమనించిన ప్రయాణికులు అప్రమత్తంగా బస్సు నుంచి దిగి కాలినడకన కొండపైకి చేరుకున్నారు. డ్రైవర్ కొంతసేపు ప్రయత్నించి బస్సును మళ్లీ స్టార్ట్ చేసి నెమ్మదిగా ఘాట్ పైకి తీసుకెళ్లాడు. అనంతరం కొండపైకి చేరుకున్న తర్వాత కాలినడకన వచ్చిన ప్రయాణికులను తిరిగి బస్సులో ఎక్కించుకుని గమ్యస్థానానికి పంపించారు. ఈ ఘటనపై ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల పరిస్థితిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. డీలక్స్ బస్సులే ఇలా మధ్యలో ఆగిపోతే ప్రయాణ భద్రతపై సందేహాలు తలెత్తుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.నిర్వహణపై ప్రశ్నలు: ఈ ఘటనతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ, సాంకేతిక తనిఖీలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రయాణికుల భద్రత దృష్ట్యా బస్సులను ముందస్తుగా సమగ్రంగా పరిశీలించి రోడ్డు మీదకు పంపాలని పలువురు కోరుతున్నారు.



# పామెన గేటు వద్ద రోడ్డు ప్రమాదం.. విద్యార్థి మృతి



**చేవెళ్ల మార్చి 07 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డు గేట్ వద్ద శుక్రవారం కారును బైకు ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందగా, మరో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం వెతిరేషపల్లి గ్రామానికి చెందిన వినీల్ (20) తన రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై షాద్‌నగర్ నుంచి చేవెళ్ల వైపు వస్తుండగా పామెన గేటు వద్ద ప్రమాదం జరిగింది. చేవెళ్ల వైపు నుంచి వచ్చిన ఆల్టో కారు అకస్మాత్తుగా యూ టర్న్ తీసుకోవడ ంతో బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాద ంలో వినీల్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు నిర్ధారించారు. బైక్‌పై ఉన్న అభిలాష్ (18)కు తలకు, చెవికి గాయ ాలు కావడంతో పాటు ఎడమ చీలమండకు ఫ్రాక్చర్ అయినట్లు తెలిసింది. అతడు ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# యాలాల మండలంలో పదోవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్

**ముఖ్య అతిథిగా ఎంపీడీవో సాయి శ్రీనిజ**

**మండల విద్యాధికారి ఎస్.మహిపాల్ రెడ్డి**



**యాలాల (మార్చి 7) ప్రజా జ్యోతి** మండల విద్యాధికారి ఎస్.మహిపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న పదోవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక విద్యా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి విద్యార్థుల కోసం నిర్వహించనున్న ఈ ప్రత్యేక కోచింగ్ కార్యక్రమం ద్వారా సుమారు 750 మంది విద్యార్థులు ప్రయోజనం పొందనున్నారు.ఈ ప్రత్యేక తరగతులు మార్చి 14 నుండి ఏప్రిల్ 15 వరకు నిర్వహించబడతాయి.ఈ కోచింగ్ కార్యక్రమం కోసం జడ్పీహెచ్ఎస్ బాయ్స్ యాలాల,జడ్పీహెచ్ఎస్ అగ్గనూర్,ప్రతిభ రెసిడెన్షియల్ స్కూల్,గౌతమి మోడల్ పాఠశాల కేంద్రాలుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. మొత్తం నాలుగు కేంద్రాల్లో ఈ ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించి మార్చి 7న సమావేశం నిర్వహించి మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వివరాలు తెలియజేశారు.విద్యార్థులు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి ప్రత్యేక తరగతులకు హాజరై మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయనున్నట్లు తెలిపారు.అనంతరం మండల స్థాయిలో "టాలెంట్ సెర్చ్ " పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులు అందరూ సహకరిం చా లని కోరా రు.ఈ కార్యక్రమంలో ఆర్‌పీలు గోవర్ధన్ రెడ్డి,శివప్ప,బాలకృష్ణ,పరమేశ్, దీపక్ రాథోడ్, ప్రభాకర్ చారి,రవి, మురహరి,సంజీవ్ శశిధర్ రావు పాల్గొన్నారు.

# మంబాపూర్ లో రోడ్డు డివైడర్ ఏర్పాటు

**-పనులను పరిశీలించిన డిఈ శ్రావణ్ కుమార్**



**తాండూరు మార్చ్ 7 ప్రజా జ్యోతి :-** పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామం వద్ద ప్రజలు, వివిధ వాహనాల రద్దీని గుర్తించిన ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఉన్న తా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు హైదరాబాద్ ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్డు డివైడర్ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా తాండూరు ఆర్ అండ్ బి శాఖ డి ఈ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అత్యంత రద్దీగా ఉండే మంబాపూర్ చౌరస్తా వద్ద నుండి సుమారు కిలోమీటర్ మేరకు రోడ్డును విభజించి డివైడర్ తో పాటు సెంటర్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. దీంతో ప్రయాణికుల రాకపోకల తో పాటు వివిధ వాహనాలు రాకపోకలు సాధించడం కోసం ఇబ్బందులు తొలగిపోతావని చెప్పారు. డివైడర్ పనులు పూర్తికాగానే రెండు వైపులా బీటీ రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేస్తామని చెప్పారు.

# మహిళా సాధికారతే దేశ అభివృద్ధి

- మహిళలు అందరూ చదవాలి అందరూ ఎదగాలి
- అంట్లు తోమడం నుండి ఆకాశాన్ని అధిరోహించే స్థాయికి మహిళలు
- సాయి విద్యనికేతన్ స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం



**కోటపల్లి మార్చి07(ప్రజా జ్యోతి):**దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ఉంది మహిళల సంకల్పం నేటి ఆధునిక కాలంలో అంతకంతకు పెరిగిపోతుంది ఇంకా ఎత్తులకు పై ఎత్తులు పెరగాలి అధికధా మహిళా ప్రపంచం అభివృద్ధి సాధించిందని చెప్పుకోవడం నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం కావున కోటపల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రైవేట్ పాఠశాల అయినా సాయి విద్యనికేతన్ స్కూల్లోని ఉపాధ్యాయులు చిన్నారులతో కలిసి ఊరంతా ఊరేగిస్తూ మహిళల ఆధిక్యత సాధించాలి మహిళా సాధికారత దేశావివృద్ధిలో ఎంతో ముఖ్యం అంటూ పలు విధాలుగా నినాదాలు ఇస్తూ మహిళలు సైతే దేంట్లోనూ తక్కువ కాదని గొంతెత్తి చాటుతూ ఉ్రరందరిని కనువిందు చేసారు ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ అనాటి కాలం నుండి నేటి ఆధునిక కాలం వరకు సైతం మహిళా ఒక ఉన్నతమైన శక్తి మహిళా లేనిదే సృష్టి లేదు మహిళా దినోత్సవం వెనక ఎంతో మంది మహిళల చరిత్ర దాగి ఉందని నేడు ప్రస్తుత కాలంలో మహిళలు సైతం ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ఉన్నతమైన జీవనం సాగిస్తున్నారు ఇంకా ఉన్నతమైన జీవితం అనుభవిస్తూ మరెన్నో విజయాలు సాధించాలని మాట్లాడారు.

# రోడ్లపైనే కూరగాయల వ్యాపారం

-తాండూర్ లో రైతుబజార్ మాయం!

-కళగా మిగిలిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్

-ఎమర్జెన్సీ వాహనానికి సైతం అడ్డంకి



**తాండూరు మార్చ్ 7 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణములో కూరగాయల వ్యాపారం రోడ్డుపైనే కొనసాగుతుంది. దీంతో ఎమర్జెన్సీ 108 వాహనానికి సైతం అడ్డంకిగా మారిన సన్నివేశం శనివారం చోటుచేసుకుంది. తాండూరు పట్టణంలో నిత్యం వివిధ పనుల కోసం వేలాదిగా ప్రజలు తరలివస్తారు. అదే స్థాయిలో చిరు వ్యాపారులు, రోడ్ల పైన కూరగాయలు విక్రయించే వారు, అలాగే తోపుడుబండ్ల పైన పళ్ళు కూరగాయలు వంటి వాటిని విక్రయిస్తూ వ్యాపారం కొనసాగిస్తున్నారు. దీంతో 50 అడుగుల రోడ్డు కాస్త చిన్నదిగా మారిపోతుంది. నిత్యం ద్విచక్ర వాహనాలతో పాటు కార్లు ట్రాక్టర్లు ఈ రోడ్డున వెళ్లడం ఎంతో ఇబ్బందిగా మారిపోయింది. వేల సంఖ్యలో పాదాచార్యులు అదేవిధంగా పనుల కోసం తాండూర్ కు వస్తారు. అలాగే కూరగాయల వ్యాపారులు రద్దీగా ఉండడంతో రాకపోకలకు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గతంలో రైతు బజార్ ఏర్పాటు చేసినప్పటికీ అక్కడికి రైతులు కూరగాయలు విక్రయించడం కోసం వెనుకడుగు వేశారు. మున్సిపల్ అధికారులు గానీ పోలీసులు గాని పట్టించుకోకపోవడంతో రోడ్లపైనే వ్యాపారాలు సాగిస్తున్నారు. శనివారం రోజు ఓ ఎమర్జెన్సీ వాహనం జిల్లా ఆసుపత్రికి వచ్చే క్రమంలో కూరగాయల వ్యాపారులు నీడగా ఏర్పాటు చేసుకున్న తాడిపత్రి కి చిక్కుకొని కాస్త ఇబ్బందిగా మారిన సన్నివేశం కనిపించింది. తాండూరు పట్టణంలోని బాలాజీ నర్సింగ్ హోమ్ ముందర అప్పట్లో ఎడ్ల బజార్ కొనసాగేది. దానిని తాండూరు మండల పరిధిలోని ఖాంజాపూర్ గ్రామ సమీపంలో కి మార్చడంతో ఇదే స్థలంలో రైతు బజారును ఏర్పాటుచేసి రైతులు పండించిన కూరగాయలను సేకరించడం కోసం అనువైనదిగా ఎంపిక చేశారు. తదుపరి కొన్నాళ్లకే గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయడం కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. కూరగాయల విక్రం కోసం దుకాణ సముదాయాలు అదేవిధంగా షెడ్లు నిర్మించారు. కొద్దికాలంలోనే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ మూత పడిపోయే స్థితికి చేరుకుంది. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందిస్తారో లేదు చూడాల్సిందే.



## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 8వ వార్డులో హెల్త్ క్యాంప్..

**- క్యాంప్ ను సందర్శించిన కలెక్టర్ దీపక్ తివారి**

**పరిగి, మార్చి 07 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు ఎస్టీ బాలికల హాస్టల్ విద్యారణ్యపురి తుంకలగడ్డలో నిర్వహించిన హెల్త్ క్యాంప్ అలాగే ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సందర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్లో విద్యార్థినులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. విద్యార్థులకు అవసరమైన వైద్య సేవలను అందిస్తూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి అధికారుల ద్వారా అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్పర్సన్ కడుముల రజిత వెంకటేష్ పాల్గొని, ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే 8వ వార్డ్ కౌన్సిలర్ హబీబ్ వున్నీసా అయ్యూబ్ పాల్గొని అభివృద్ధి వార్డు అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు.ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో



ప్రజాపాలన స్పెషల్ ఆఫీసర్ విశాల్, ఏయంసి వైస్ చైర్మన్ అయ్యూబ్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, కాలేజీ ప్రిన్సిపల్ తోపాటు కాలనీ వాసులు కాశిఫ్ ముజాక్కిర్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దాం

**-పారిశుద్ధంపై ప్రత్యేక కార్యచరణ**

**-99 రోజుల ప్రణాళిక అమలు దిశగా అడుగులు వేద్దాం**

**-గ్రామ సర్పంచు నర్సమ్మ**



**తాండూరు మార్చ్ 7 ప్రజా జ్యోతి :-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిత్యం గ్రామములో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా కృషి చేద్దామని తాండూరు మండలం చెంగోల్ గ్రామ సర్పంచ్ మాల నర్సమ్మ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు . శనివారం రోజు స్థానిక ప్రాథమిక పాఠశాల వద్ద పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని పరిసరాలు మురుగు కాలువలు వాటివి పరిశుభ్రంగా ఉంటే దోమలను తరిమేయడం సులువు అవుతుందని చెప్పారు. గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దరంతో ప్రజల ఆరోగ్యానికి భరోసా నిచ్చే విధంగా నమ్మకానికి కలిగిస్తామని చెప్పారు. అదేవిధంగా వ్యక్తిగతంగా కూడా ఎవరికివారు పరిసరాల పరిశుభ్రత పైన బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, వార్డు సభ్యులు సారికి,మణికర్ గౌడ్, కవిత చాంద్ పాషా, అంగన్వాడీ టీచర్స్, స్థానిక ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు యువకులు తదితరులున్నారు.

## 7వ వార్డు కౌన్సిలర్ ఇర్షాద్ కు ఘన సన్మానం

**-శుభాకాంక్షలు చెప్పిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దీప నర్సింలు**



**తాండూరు మార్చ్ 7 ప్రజా జ్యోతి :-** తాండూరు పురపాలక సంఘం 7వ వార్డు నూతన కౌన్సిలర్ గా బాధ్యతలు చేపట్టిన ఇర్షద్ కు ఘన సన్మానం లభించింది. శనివారం రోజు తాండూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్, ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పట్లోళ్ళ దీపా నర్సింలు శాలువా, మెమోంటొ తో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. పురపాలక సంఘంలో కౌన్సిలర్గా విజయం సాధించిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన 12 మంది మున్సిపల్ కౌన్సిలర్లకు తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. అదేవిధంగా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు పట్లోళ్ళ నర్సింలు, శ్రీనివాస్ చారి, శ్రీనివాస్,నరేందర్ గౌడ్,8వ వార్డు కౌన్సిలర్ జావీద్,పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.